
సాక్షి 24|7
రంగారెడ్డి
మంగళవారం 29-8-2017





గ్రూపు, మీడియం వారీగా విద్యార్థుల నమోదు

	ఎంపీసీ		బైపీసీ		సీఈసీ		హెచ్ఈసీ	
	తెలుగు	ఇంగ్లిష్	తెలుగు	ఇంగ్లిష్	తెలుగు	ఇంగ్లిష్	తెలుగు	ఇంగ్లిష్
ఫస్టియర్	475	261	469	303	1,227	145	351	0
సెకండియర్	215	301	367	150	771	30	256	0

ఉర్దూ మీడియం: ఫస్టియర్‌లో 18 మంది, సెకండియర్‌లో 27 మంది విద్యార్థులు ఉన్నారు.


మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు

అడ్మిషన్లు ఫుల్

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య

- గతేడాదితో పోల్చితే 1,115 మంది అదనంగా చేరిక
- ఉత్తమ బోధన, వసతుల కల్పన, ఇంగ్లిష్ మీడియం ఫలితమే..
- చదువుతోపాటు ఆటలకూ తగిన ప్రాధాన్యం
- దాతల సాయంతో కొన్నిచోట్ల మధ్యాహ్న భోజనం అందజేత
- ప్రత్యేక తరగతులతో పెరుగుతున్న ఉత్తీర్ణత శాతం

ప్రభుత్వ జూనియర్ కాలేజీల ముఖచిత్రం మారుతోంది. ప్రైవేటుకు దీటుగా విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. మెరుగైన ఫలితాలు, ఉత్తమ బోధన, మౌలిక వసతుల కల్పన, ప్రత్యేక తరగతుల నిర్వహణ, ఇంగ్లిష్ మీడియం పరిచయం లాంటి మార్పులు.. విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల వైపు నడిపిస్తున్నాయి. ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడమే దీనికి నిదర్శనం. కొన్ని కళాశాలల్లో మంజూరైన సీట్ల కంటే.. అదనంగా విద్యార్థులు చేరడమే సర్కారు కాలేజీలపై విశ్వాసం పెరుగుతోందనడానికి ఉదాహరణ. - సాక్షి, రంగారెడ్డి జిల్లా

వివరాలు 6లో ▶

బోధన బాగుంది



అధ్యాపకులు అన్ని పాఠ్యాంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారు. ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగా వారు బోధిస్తున్నారు. ఒకవేళ అర్థంకాని విషయాలను మేం అడిగితే.. చాలా ఓపిగ్గా మాకు తిరిగి వివరిస్తున్నారు. దీంతో మంచి ఫలితాలను సాధిస్తామన్న ధీమా మాకు ఉంది.

– భానుప్రసాద్, ఇంటర్ ఫస్టియర్ (సీఈసీ), ప్రభుత్వ జూనియర్ కళాశాల, మొగిలిగిద్ద, ఫరూఖ్‌నగర్ మండలం.


ఫార్మా భూ నిర్వాసితులకు చెక్కు అందజేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

- ఫార్మాకు భూములిచ్చే విషయంలో రైతులంతా సహకరించాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- నక్కర్తమేడిపల్లిలో 209 మంది రైతులకు చెక్కుల పంపిణీ

అన్యాయం జరగనీయం

యాచారం(ఇబ్రహీంపట్నం):

ఫార్మాసిటీ ఏర్పాటుతో ఈ ప్రాంతానికి మహర్దశ పట్టనుందని, రూ. 5వేలకు పైగా కోట్ల ప్రాజెక్టుకు రైతాంగమంతా సహకరించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఫార్మాకు భూములు సేకరించిన నక్కర్తమేడిపల్లి, నానక్‌నగర్, తాడిపర్తి, కుర్మిద్ద గ్రామాలకు చెందిన 209 మంది రైతులకు 169 ఎకరాలకు సంబంధించి సోమవారం నక్కర్తమేడిపల్లిలో స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి రూ.12 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మాసిటీ ఏర్పాటుకు సహకరించండి, మీ బతుకుల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. ఫార్మాలో భూములు కోల్పోయే ఏ ఒక్క రైతుకూ అన్యాయం

మిగతా 6వ పేజీలో ▶

శంకర్‌పల్లి రూపు రేఖలు మారనున్నాయి. అభివృద్ధి వైపు పరుగులు తీయనుంది. జాతీయ రూర్బన్ మిషన్ కింద ఈ గ్రామాన్ని ఎంపిక చేయడంతో దశ తిరగనుంది. ఆర్థిక, సామాజిక, మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం దీనికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయనుంది.


శంకర్‌పల్లి గ్రామ వ్యూ

జాతీయ రూర్బన్ మిషన్ కింద ఎంపిక

- రూ.30 కోట్ల నిధులు విడుదలయ్యే అవకాశం
- పట్టణ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

శంకర్‌పల్లికి మహర్దశ

సాక్షి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

శంకర్‌పల్లి ముఖచిత్రం మారిపోనుంది. మండల కేంద్రానికి పట్టణ సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. జాతీయ రూర్బన్ మిషన్ కింద శంకర్‌పల్లిని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఎంపిక చేసింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అభివృద్ధి అసమానతలకు మంగళం పాడాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం.. శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్‌ను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా 68శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ, అందుకుతగ్గ మౌలిక సదుపాయాలు కల్పనలో వెనుకబడ్డామని ప్రభుత్వంగుర్తించింది. ఈ నేపథ్యంలోనే రూర్బన్ మిషన్‌కు అంకురార్పణ చేసింది. 2019 నాటికీ

మిగతా 6వ పేజీలో ▶

మినీ FOCUS

మూడో గడువూ సరిపోదు!

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది.

13లో ▲

స్ఫూర్తిప్రదాతలు.. కీర్తి పతాకలు!

ఆటల్లో రాణిస్తున్న గ్రామీణ క్రీడాకారులు • రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు పతకాలు • నేడు జాతీయ క్రీడా దినోత్సవం


జాతీయ కుస్తీ పోటీల్లో శ్రీకాంత్ యాదవ్

పేదరికం.. గ్రామీణ నేపథ్యం.. వసతుల లేమి.. ఈ అవరోధాలన్నింటినీ ఎదుర్కొని ముందుకు దూసుకెళ్తున్నారు పలువురు యువ ఆటగాళ్లు. ఆటుపోట్లను తట్టుకుని విజయాల పరంపరను కొనసాగిస్తున్నారు. మట్టిలో మాణిక్యాలను తలపిస్తున్నారు. భావి క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. తగినన్ని క్రీడా సౌకర్యాలు, సరైన శిక్షణనిస్తే అంతర్జాతీయ స్థాయిలోనూ తమ సత్తా చూపిస్తామంటున్నారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా.. ఆటల్లో అప్రతిహత విజయాలను సాధిస్తున్న జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులపై ప్రత్యేక కథనాలు.


బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుతో శ్రీకాంత్ యాదవ్

మల్లయోధుల అడ్డా.. గండిపేట గడ్డ

జాతీయ స్థాయిలో పలు పతకాలు • వందల సంఖ్యలో క్రీడాకారులు

మణికొండ: సహజంగా క్రీడలు అనగానే ఎవరికైనా క్రికెట్, బ్యాడ్మింటన్, షటిల్ లాంటి ఆటలను నేర్చుకునేందుకు అత్యధికులు ఇష్టపడతారు. కానీ అందుకు భిన్నంగా గండిపేట మండలంలో కుస్తీ క్రీడపై యువత ఎంతో ఆసక్తి కనబస్తోంది. మల్లయోధులుగా మారి కళాశాల, యూనివర్సిటీ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు పడుతున్నవారు ఇక్కడ ఎంతోమంది ఉన్నారు. వారితో పాటు ఎంతో కాలంగా సుశిక్షితులైన గురువుల వద్ద శిక్షణ పొందిన వారు కొందరు ఏకంగా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించారు. గండిపేట మండలం పేరును జాతీయ స్థాయిలో మోగించిన వారు కొందరు ఉన్నారు. వారిలో నార్సింగి గ్రామానికి చెందిన శ్రీకాంత్ యాదవ్ చిన్నప్పటినుంచే కుస్తీ పోటీల్లో పాల్గొనటాన్ని హాబీగా మలుచుకున్నాడు. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతరాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించి అందరి మెప్పు పొందుతున్నాడు. జాతీయ స్థాయిలో రజతం, రెండు కాంస్య పతకాలను సాధించాడు. పంజాబ్‌లో రెండేళ్ల క్రితం జరిగిన అంతర్జాతీయ పోటీల్లోనూ పాల్గొన్నాడు. శ్రీకాంత్ వద్ద కుస్తీలో మెలకువలు నేర్చుకున్న శేఖర్ యాదవ్, ప్రభాకర్, రోహిణి యాదవ్, భానుప్రకాశ్‌లు జాతీయ స్థాయిలో రెండేసి కాంస్య పతకాలను సాధించారు. వీరితో పాటు విజయ్‌కుమార్, రిషికారెడ్డిలు జాతీయ స్థాయి పోటీలలో మూడేసి కాంస్య పతకాలను సాధించి గండిపేట మండల పేరును దశదిశలా వ్యాపింపజేశారు. కఠోర శ్రమతోనే ఈస్థాయికి వచ్చామని వారంతా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తమ అభిప్రాయపడ్డారు.


జాతీయ స్థాయి పతకంతో రిషికారెడ్డి


సాధించిన పతకాలతో శ్రీకాంత్ యాదవ్

ఇదీ.. రాఘవేందర్ 'పవర్'

శంషాబాద్ రూరల్(రాజేంద్రనగర్): మండలంలోని గొల్లపల్లి వాసి రాఘవేందర్‌గౌడ్ జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాధిస్తున్నాడు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇప్పటికే ఎన్నో విజయాలను తన సొంతం చేసుకున్నాడు. 2016లో ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రజత పతకం పొందాడు. 2017–18లో స్ట్రాంగ్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ టైటిల్ సాధించాడు. పవర్ లిఫ్టింగ్‌లో సౌత్ ఇండియా పోటీల్లో బంగారు పతకం, ఆల్ ఓవర్ ఇండియా పోటీల్లో రజతం సొంతం చేసుకున్నాడు. 2010 నుంచి 2013 వరకు వరుసగా వివిధ విభాగాల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో 7 స్వర్ణాలు సాధించాడు. ఇంటర్ కాలేజీ టోర్నమెంట్లలో 2009 నుంచి 2014 వరకు బెస్ట్ లిఫ్టర్, బెస్ట్ ఫిజిక్ టైటిళ్లు సొంతం చేసుకున్నాడు. సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యాడు. వీటితో పాటు 2013లో ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ స్ట్రాంగ్‌మ్యాన్ ఆఫ్ ఇండియా, సీనియర్ నేషనల్ స్ట్రాంగ్ మ్యాన్ ఆఫ్ ఇండియా, 2014లో జూనియర్ నేషనల్ స్ట్రాంగ్ మ్యాన్ ఆఫ్ ఇండియా, 2012లో సౌత్ ఇండియా స్ట్రాంగ్ మ్యాన్, 2011 నుంచి 2014 వరకు వరుసగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్ట్రాంగ్ మ్యాన్‌గా గెలుపొందాడు.



పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రాఘవేందర్ గౌడ్

పేదరికం వెంటాడినా క్రీడల్లో మెరిశారు

హయత్‌నగర్(ఇబ్రహీంపట్నం): పేదరికం వెంటాడినా.. మొక్కవోని దీక్షతో హాకీ క్రీడలో సత్తా చాటుతున్నారు హయత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరుస్తున్నారు. చెన్నై, రాంచీ, భోపాల్, హరియాణాలలో జరిగిన అండర్– 14, అండర్– 19 విభాగాల్లో బహుమతులు సాధించారు. ప్రస్తుతం జాతీయ జాతీయ స్థాయిలో ఆడేందుకు 9మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. ఢిల్లీలో జరిగే పోటీలకు సిద్ధమవుతున్నారు.


జాతీయ హాకీ జట్టుకు ఎంపికైన విద్యార్థులతో పీఈటీ భాస్కర్‌రెడ్డి, కోచ్ లక్ష్మణ్

అమ్మ ప్రోత్సాహంతో..



నేను ఐదో తరగతిలో ఉండగానే మా నాన్న చనిపోయారు. అమ్మ ఇళ్లల్లో పని చేస్తూ మమ్మల్ని చదివిస్తోంది. ఆమె ప్రోత్సాహంతోనే అక్కాచెల్లెళ్లం హాకీలో శిక్షణ తీసుకుంటున్నాం. 8వ తరగతి చదువుతున్న మా చెల్లెలు కూడా జాతీయ జట్టుకు ఎంపికైంది. ప్రతిరోజూ సాధన చేసున్నాం.

– సాపి అపర్ణ, 10వ తరగతి

అంతర్జాతీయ జట్టులో స్థానమే లక్ష్యం



కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా హాకీ అంటే ఇష్టం. రెండేళ్ల నుంచే సాధన చేస్తూ జాతీయ జట్టుకు ఎంపికయ్యా. పీఈటీ భాస్కర్‌రెడ్డి, కోచ్ లక్ష్మణ్ ప్రోత్సహిస్తున్నారు. వారి సహకారంతో మరింత కష్టపడి అంతర్జాతీయ జట్టులో స్థానం సంపాదించడమే లక్ష్యంగా ప్రాక్టీస్ చేస్తున్నాం

– జొన్నలగడ్డ మధు, 10వ తరగతి

కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా..



మా తల్లిదండులు కూలి పని చేస్తూ నన్ను చదివిస్తున్నారు. పీఈటీ భాస్కర్‌రెడ్డి వల్లే మాకు హాకీపై ఆసక్తి పెరిగింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో హాకీ జాతీయ జట్టుకు ఎంపికయ్యా. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేలా అంతర్జాతీయ జట్టులో స్థానం సాధిస్తా.

– అందుగుల సుజాత, 10వ తరగతి

రోడ్డు ప్రమాదంలో హెచ్ఎం దుర్మరణం

బైకును ఢీకొన్న స్కార్పియో.. మదన్‌పల్లి సమీపంలో ఘటన

శంషాబాద్ రూరల్(రాజేంద్రనగర్): జాతీయ రహదారిపై అదుపుతప్పిన స్కార్పియో వాహనం డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొన్న సంఘటనలో ప్రధానోపాధ్యాయుడు దుర్మరణం చెందాడు. మండలంలోని మదన్‌పల్లి సమీపంలో సోమవారం సాయంత్రం ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పాల్మాకులకు చెందిన నక్క గోపాల్ శంషాబాద్ పట్టణంలోని ఎయిర్‌పోర్టు కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం పాఠశాలలో విధులు ముగించుకుని పట్టణంలోని ఎంఈఓ కార్యాలయానికి వచ్చాడు. అక్కడ తోటి ఉపాధ్యాయులతో కాసేపు సరదాగా గడిపి బైక్‌పై పాల్మాకులకు బయలుదేరాడు. మదన్‌పల్లి బస్టాప్ దాటగానే షాద్‌నగర్ వైపు నుంచి వస్తున్న స్కార్పియో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను దాటి బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్‌పై నుంచి ఎగిరిపడిన గోపాల్‌కు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురికి తరలించారు. గోపాల్ మృతితో ఆయన స్వగ్రామం పిల్లోనిగూడలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరణ వార్త విన్న తోటి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శోక సంద్రంలో మునిగిపోయారు.


మృతి చెందిన గోపాల్


మదన్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై బైక్‌ను ఢీకొన్న స్కార్పియో, గోపాల్ (ఫైల్)

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

షాద్‌నగర్: టీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమవుతోందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ వనరులను బేరీజు వేసుకుంటూ తెలంగాణ ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా మళ్లీ వనరులు మనం దక్కించుకోవడానికి ఉద్యమం చేయాల్సిన అవసరం వచ్చేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిలో మన వాటా మనం ఇప్పుడు దక్కించుకోలేకపోతే ఇంకెప్పుడూ దక్కించుకోలేక పోతామన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పాలమూరు, రంగారెడ్డి జిల్లాల నీటి వాటాను దక్కించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, టీజీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ పనులు వేగవంతం


మధుకర్‌రెడ్డి

యాచారం(ఇబ్రహీంపట్నం): నక్కర్తమేడిపల్లి గ్రామంలో ఫార్మాకు భూసేకరణ వేగవంతం చేయడానికి ఇబ్రహీంపట్నం ఆర్డీఓ మధుకర్‌రెడ్డి దృష్టి పెట్టారు. సెప్టెంబర్ 18న నక్కర్తమేడిపల్లిలో ఫార్మాపై కాలుష్య నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఆలోపే గ్రామంలో అసైన్డు, పట్టా భూమిని మొత్తం సేకరించి, అర్హులైన రైతులకు పరిహారం ఇచ్చేలా చూస్తున్నారు. మొదటి నుంచి ఫార్మా భూ బాధితులకు జాయింట్ కలెక్టర్– టీఎస్ఐఐసీ జోనల్ చైర్మన్ ఉమ్మడి సంతకాలతో కూడిన చెక్కులు అందజేసేవారు. చెక్కుల పంపిణీలో తీవ్ర జాప్యం జరిగింది. వచ్చే నెల నక్కర్తమేడిపల్లి గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ ఉన్న నేపథ్యంలో భూసేకరణ వేగవంతానికి ప్రభుత్వం ఆర్డీఓకే చెక్ పవర్ ఇచ్చింది.

రూ.288 కోట్లు ఇవ్వండి

నక్కర్తమేడిపల్లి పట్టా రైతులకు తక్షణమే పరిహారం అందజేసే విధంగా రూ.288 కోట్ల నిధులను మంజూరు చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ మధుకర్‌రెడ్డి టీఎస్ఐఐసీకి లేఖ రాసారు. పట్టా భూమికి ఎకరాకు రూ.12.50 లక్షల చొప్పున 2,088.03 ఎకరాలకు గాను రూ.261.01 కోట్లు, పత్రికల్లో నోటిఫికేషన్ల ప్రచురితం నిమిత్తం రూ.2 కోట్లు, ఇతరత్రా ఖర్చుల నిమిత్తం రూ.26 కోట్ల నిధులు తక్షణమే మంజూరు చేయాలని ఆర్డీఓ టీఎస్ఐఐసీకి లేఖ రాసారు. నిధులు మంజూరైన వెంటనే రైతులకు పంపిణీ చేయనున్నారు. సెప్టెంబర్ 10 లోపే పట్టా రైతులకు పరిహారం అందజేయడం కోసం నిధులు అత్యవసరమని లేఖలో పేర్కొన్నట్లు తెలిసింది.

నీళ్లచారు.. ఉడికీ ఉడకని అన్నం

- వసతి గృహాల్లో విద్యార్థుల అవస్థలు
- స్వచ్ఛమైన మంచినీరు కరువు


నాసిరకం భోజనాలు పెడుతున్నారని ఎంపీపీ, వైస్ ఎంపీపీలకు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థులు

శంకర్‌పల్లి: వసతిగృహాల్లో చదువుకునే విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసి ఖర్చు చేస్తున్నా వారికి మాత్రం సరైన పోషకాహారం లభించడం లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వార్డెన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. శంకర్‌పల్లి మండల కేంద్రంలో బీసీ బాలుర వసతి గృహం, ఎస్సీ బాలుర వసతి గృహాలు ఉన్నాయి. ఎస్సీ బాలుర వసతి గృహం భవనం మరమ్మతులు ఉండటంతో బీసీ వసతి గృహంలో వసతి కల్పించారు. బీసీ వసతి గృహంలో 60 మంది, ఎస్సీ బాలుర వసతి గృహంలో 70 మంది విద్యార్థులు ఉన్నారు. ఇలా వచ్చిన వారిలో చాలా మంది దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారే. అయితే వారు వసతి గృహంలో సౌకర్యాలు సరిగా లేకపోవడంతోపాటు నాసిరకమైన భోజనాలు పెట్టడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలే శంకర్‌పల్లి ఎంపీపీ నర్సింలు, వైస్ ఎంపీపీ శశిధర్‌రెడ్డి వసతి గృహన్ని సందర్శించినప్పుడు నాసిరకంగా భోజనం పెట్టడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అన్నంలో పురుగులు..

అన్నంలో పురుగులు ఉండటం, నీళ్ల పప్పుచారు పెడుతుంటంతో చాలామంది విద్యార్థులు తమ ఇంటి దగ్గరి నుంచి తీసుకొచ్చిన కారం వేసుకుని కడుపు నింపుకుంటున్నారు. వసతి గృహంలో వాటర్ ఫిల్టర్ సౌకర్యం ఉన్నా అది ఉపయోగంలో లేదు. దీంతో విద్యార్థులు నల్లా నీటిని వాడుతున్నారు. వసతి గృహంలో చదువుకునే పాఠశాలకు చాలా దూరంగా ఉండటం వలన ప్రతి నిత్యం ఉదయం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే వాగులో నుంచి నడుచుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇక వార్డెన్ ప్రతినిత్యం వసతి గృహంలో అందుబాటులో ఉండాల్సి ఉండగా ఎప్పుడూ కనిపించరు.

కబ్జాకు యత్నించిన ఆరుగురి రిమాండ్

శంషాబాద్ రూరల్(రాజేంద్రనగర్): దౌర్జన్యంగా భూమిలోకి ప్రవేశించడమే కాకుండా చుట్టూ ఉన్న ప్రహరీని కూల్చి వేసిన ఘటనలో ఏడుగురుని పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఎస్సై అహ్మద్ పాషా తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రషీద్‌గూడ శివారులో సర్వే నంబర్లు 79, 80, 81లలో నగరానికి చెందిన అజంతా లిమిటెడ్ కంపెనీ యజమాని నవేల్ పటేల్‌కు 24.27 ఎకరాల పొలం ఉంది. భూమి చుట్టూ ప్రహరీ నిర్మించారు. కాగా ఈ భూమిపై మాకు హక్కు ఉందంటూ రషీద్‌గూడకు చెందిన ఎండీ ఉస్మాన్, ఎండీ మునీర్, ఎండీ షరీఫ్, ఎండీ రయీస్, ఎండీ ఖాజా, ఎండీ ఖాదర్ ఆదివారం పొలం వద్దకు వెళ్లారు. జేసీబీతో దాదాపు 85 అడుగుల దూరం వరకు ప్రహరీని కూల్చివేసి భూమిలోకి దౌర్జన్యంగా ప్రవేశించారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఆరుగురితో పాటు జేసీబీ డ్రైవర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. జేసీబీని సీజ్ చేశారు.

కరెంటు స్తంభాన్ని ఢీకొన్న ఆటో


ఇందిరానగర్ దొడ్డి వద్ద కరెంటు స్తంభాన్ని ఢీకొన్న ఆటో ట్రాలీలు

శంషాబాద్‌రూరల్(రాజేంద్రనగర్): ఓ బాలుడుని తప్పించబోయిన ఆటో ట్రాలీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. మండలంలోని నర్కూడ రోడ్డులో ఇందిరానగర్ దొడ్డి సమీపంలో సోమవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ నుంచి ఓ ఆటో ట్రాలీ నర్కూడ వైపు వెళ్తుంది. ఇందిరానగర్ దొడ్డి దాటగానే రోడ్డుపై ఓ బాలుడు పరుగెత్తుకుంటూ వచ్చాడు. బాలుడిని తప్పించబోయిన ఆటో ట్రాలీ ఎడమ వైపు రోడ్డు పక్కన ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొంది. దీంతో స్తంభం అడుగు భాగంలో విరిగి రోడ్డుపైకి ఒరిగిపోగా.. కరెంటు సరఫరా నిలిచిపోయింది. ఇదే సమయంలో కవ్వగూడ వైపు నుంచి వస్తున్న ఆటో ట్రాలీ కరెంటు స్తంభం చివరి భాగాన్ని ఢీకొని నిలిచిపోయింది. ఈ సంఘటనలో ఎవరికీ పెద్దగా గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. రోడ్డుపైకి స్తంభం ఒరిగిపోవడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఎదురయ్యాయి. సమాచారం అందుకున్న ట్రాన్స్‌కో అధికారులు స్తంభాన్ని మార్చి కరెంటు పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.

రాళ్లగూడ రోడ్డులో...



శంషాబాద్: మండల కేంద్రంలోని రాళ్లగూడ రోడ్డులో ఓ ఆటో కరెంటు స్తంభాన్ని ఢీకొంది. సోమవారం మధ్యాహ్నం శంషాబాద్ వైపు వెళుతున్న టాటా ఏస్ ఆటో అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న 33 కేవీ కరెంటు స్థంభాన్ని ఢీ కొనడంతో స్తంభం ఆటోపైకి ఒరిగింది. ఆటో డ్రైవర్ అప్రమత్తమై అందులోంచి దిగిపోయాడు. స్థానికులు వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో రహదారిపై పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామైంది.

హుక్కా సెంటర్‌పై దాడి

కొత్తూరు: నిబంధనలకు విరుద్ధంగా హుక్కా సేవిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఎస్సై శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం... ఇన్ముల్‌నర్వకు చెందిన వాహిద్ (20), షకీల్(20)లు స్థానికంగా ఉన్న దర్గా ఆవరణలో ఆట వస్తువుల వ్యాపారం చేస్తున్నారు. కాగా వీరు గత కొన్ని రోజుల నుండి హుక్కా సేవిస్తున్నట్లు సమాచారం అందడంతో వారిపై నిఘా పెట్టి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.



VEHICLE FOR SALE

■ 4 TATA ACE, 2 Dost and 3 407 Available for Sale. For Details Contact. Gujjari Gardens, Quthbullapur. 9334116963. [H-693628]



■ CA-IPCC-2nd గ్రూప్ (ఇదే ఎటెమ్ట్‌లో తప్పక పాసయ్యే విధంగా) ట్యూషన్ ప్రోగ్రామ్! కాన్ఫిడెన్స్‌తో సంప్ర॥ AK's ఆనంద బాగ్ మల్కాజ్‌గిరి, Hyd-47 ఫోన్: 9703558265 [HA-48542]

■ SSC/Inter Pass/Fail Join Degree, BA, B.Com, B.Sc, PG (All) Open 10th/Inter one sitting PRR College, Koti. 9246162339 DSNR 9848389369. [H-785088]

SPOKEN ENGLISH

■ 30 Days Free Spoken English Course by Faculty Factory Balaram Consultancy Services facultypoint@gmail.com. 9885526890. [HA-2333]

TUITIONS

■ Maths 99 Academy Home Tuitions 1-X/ Inter/ IIT/ Eamcet/ B.Tech/ Degree/ Diploma/ GRE/ GMAT/ Arithmetic: 8297797077 [H-693623]



■ అభివృద్ధి చెందుతున్న చోట పెట్టుబడి పెట్టండి అధిక రాబడి పొందండి. HYD- వరంగల్ హైవేలో ఆలేరు వద్ద ప్రగతి రిసార్ట్స్ వారి DTCP వెంచరులో ప్లాట్లు కలవు. Ph: 93917 72345 [G-617319]

BUILDING CONSTRUCTION

■ HMDA/ GHMC/ DTCP... Building Plans & Designs, Layout Permissions, online Submissions/ Approvals, LRS Shortfalls. 9030745554. [H-693240]

FARM HOUSE FOR SALE

■ Unique Concept 1/2 Acre Farm House. 1000 Sft. Villa. 50 Farms on 32 Acre Club House Swimpool. 15000 Trees Planted 30 Mints from APPA Junction. Ph:9866669768. [H-693495]

FLAT FOR SALE

■ SFT 2,800/లకే ఇంటర్నేషనల్ Airport (VJA) IT Park వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్టనర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

HOUSE FOR SALE

■ Indp. Duplex హౌస్ HMDA Lay out 25L to 50L. 5 KM from ఆదిబట్ల, IT కంపెనీస్, Nr. ORR, లోన్స్ B.భీమ్ రెడ్డి. 9700974808, 8885060742 [HA-8270]

■ Indp. 2 BHK 19,90,000/- Nr. Hayath nagar Gated Comm. with all Developments Loans. HMDA LRS R.Laxma Reddy. 9290009902, 9441091936, 8019622225. [H-691027]

LAND FOR SALE

■ Road Facing Fencing 2 Acr, 5 Acr land for sale in Yacharam Nandhiva naparthi, Nizampet, Pragathi Nagar Flat for Sale. 8686353486 [H-618941]

PLOT FOR SALE

■ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న యాదగిరి గుట్టలో సకల సౌకర్యాలుగల హైవే ఫేసింగ్ లేఅవుట్స్ లో ప్లాట్లు EMI అవకాశం (మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. జీతం+ కమీషన్). 9949230970. [H-693978]

■ మౌలాలి, ఇండస్ట్రియల్ ప్లాట్ 1023 Sq.Yds నార్త్/ వెస్ట్ కార్నర్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 9849619544. [H-693685]

■ రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు లోకల్ బస్సుల 100 గ॥ 1,50,000/- మాత్రమే EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ, @ Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్‌బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. Ph: 9849973149, 23739969. [HA-6892]

■ Adibatla HMDA అప్రూవ్ All డెవలప్‌డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1550]

■ ఇల్లు కట్టు కోవడానికి 100 గ॥ 95 వేలకే బుకింగ్ 9 వేలకే & 9000x10 నె॥ Nr. ఎయిర్ పోర్ట్ @ షాద్‌నగర్, నీయర్ సువర్ణ భూమి. ఫోన్: 9553877779 [HA-5832]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,50,000/- EMI (నెలకు 5 వేలు మాత్రమే) ఫ్రీ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్ బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్, Ph: 8185936389, 040-40246023. [HA-6893]

■ 150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5831]

■ నూతన రాజధాని అమరావతిలో తక్షణం ఇండ్లు నిర్మించుకొనుటకు తక్కువ ధరలో తాడికొండ గ్రామంలో CRDA Approved Plots కలవు. LP No. 09/GNT/2016. ఫోన్: 9652525050 [H-693841]

■ ఇల్లు కట్టుకోవడానికి 150 గ॥ 1.49 వేలకే. షాద్‌నగర్, సంగారెడ్డి, వికారాబాద్ 7వేలకే బుకింగ్ & మిగితా 7000x20 నెలల వాయిదాలు. 9553877779 [HA-5833]

■ యాదాద్రి టెంపుల్‌కి 1 KM లో DTCP అప్రూవ్ గేటెడ్ కమ్యూనిటీలో విత్ ఆల్ డెవలప్‌మెంట్స్ ప్లాట్లు కలవు. లాంచింగ్ ఆఫర్ 10గ్రా॥ గోల్డ్ ఫ్రీ. ఫోన్:9951662211. [H-693928]

■ షాద్‌నగర్ మీదుగా నిర్మించబడుతున్న రీజనల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా 10 ని॥ ఉచిత సంరక్షణ సకల సౌకర్యాలతో ప్రభుత్వ అనుమతులున్న 4 లక్షల విలువైన గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు కలవు. ఫోన్: 9063896536 [HA-030]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 96403 08635 [B-357]

■ నమ్మండి అందరిలా మేం కాదు 100 బెడ్స్ హాస్పిటల్ రిసార్ట్ 5 టెంపుల్స్ 40 to 120 రోడ్స్ కరెంట్ వాటర్‌తో రెడీగా ఉన్న మా టౌన్‌షిప్‌లో గ॥ 2600 మా॥. 9121793882/ 9951397563 [H-693982]

■ విజయవాడ NH-5 దగ్గర K.L. University ఎదురుగా CRDA approved Plots చ॥గ॥కు 8000/- మాత్రమే Limited Plots available. Ph: 9703552277 [H-693795]

■ N/E Corner Plot 1783 Sq.Yds. with 3 Sided 40 Ft. Road for Sale at Gandi Maisamma Before ORR Suites for Apts. Cont. 9866568999. [H-691465]

TO-LET

■ Tarnaka Street No:2, Vijaya Residency 2nd Floor, 3 BHK Flat No: 202, 24 hrs. Water, Lift, Car Parking 100% Vastu. Contact: 9490134478. [H-693440]

■ For Infosys/ Genpact Employees at Pocharam 3 BHK Villas in 6 Acre Gated Community with Club House, Swimpool Generator Backup Must See. 9701087656. [H-693496]

■ 3 BHK, Flat No-3B, Srinidhi Apartments, Road No.2, Street No.6, West Maredpally, Secunderabad-26, Cont: 9440334415. for Rent. [H-691414]



FOR SALE

■ మయూర్ ఎలక్ట్రానిక్స్. LED, LCD, TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడును. Ph: 9618879342, 8297979123. [H-691315]

■ శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్ LED T.V లు మొబైల్ ఫోన్లు A/C, ఫ్రిజ్‌లు, i ఫోన్లు బ్రాండ్‌న్యూ కొనబడును. సంప్రదించండి. 9705490653, 7702779307. [HA-369]

SAREES & DRESSES

■ కంచిపట్టు, బెనారస్, ఉప్పాడ, ఏక్తా పట్టు, గద్వాల్, నారాయణపేట, కలకత్తా వర్క్ సారీస్, సూరత్ డిజైనర్ సారీస్, నైటీస్, పెట్టికోట్స్, లెగ్గింగ్స్, దుపట్టా & రేమండ్, సియారం, లెనిన్ అన్ని రకాల వస్త్రాలు మరియు చీరలు, తయారీ వ్యయం వద్ద లభిస్తాయి. Opp. మహంకాళి ఆలయం, Sec-bad. ఫోన్: 8498900930, Opp: అంజలి థియేటర్, జనరల్ బజార్. ఫోన్: 7416166752. [HA-963]

ASTROLOGY



■ ఓం శ్రీ జ్యోతిష్యం - సమ్మక్క పూజారి - ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు, చెడు ప్రయోగాలు పరిష్కారం. ముఖం, చేయిచూసి జ్యోతిష్యం చెప్పను. టెంపుల్ బస్టాప్. KPHB. 9848163144. [HA-2125]

■ బాబా బషీర్ ఖాన్ వ్యాపారంలో నష్టం, ప్రేమ, వివాహం, విద్య, విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ॥ సమస్యలకై వెంటనే సంప్ర: 9989689194. [H-693865]

■ కేరళ మాంత్రిక జ్యోతిష్యం. మీ ఎటువంటి కఠిన సమస్యయైన 2 గంటలలో పరిష్కారం చూపబడును. 100% గ్యారంటీ. పండిట్ విశ్వనాథ్ భట్. 99637 51033. [V- 596944]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9550961658. [H-693239]

■ మీ బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీ బంగారం కొనబడు ను. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ సువర్ణావకాశం తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధర చెల్లించబడును. సంప్రదించండి: DSNR: 9550075465. [H-691417]

■ (Govt. Regd) నెలకు అధిక సంపాదన. అగర్‌బత్తి పరిశ్రమను నెలకొల్పండి. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనది మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. ఆర్డరుగా ఉన్నవారు Factory No. 7680885134 [H-693874]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-693242]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంటు కలదు. సంప్ర॥ RJ ఎం॥ప్రై॥- 82978 55042. [R-265]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. సంప్ర॥ బాలాజీ ఎం॥ప్రై॥ 95810 56712. [R-294]

■ Unique life time Opportunity "Save ur Health Increase ur Lifes Pam" with wonder full Health Care product. Ph: 7993868172, 7993605976 [HA-48441]

■ Self Employment Training for UnEmployees & House Wives can Earn 10K to 20K per Month Balram Consultancy Services. 8977799840. [HA-2335]

■ Invest in our Business and Earn upto 15% Benefit per Month (Running 2nd year). Contact: 9705671867. [H-693688]

HEALTH CARE



■ మీ ఇంట్లో మందు త్రాగుటకు బానిసై ఉన్నారా? త్రాగుట మానండి, త్రాగే వారికి తెలియకుండా మాన్పించండి. హోమియో మందు (ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు) సంప్ర: 8099380993. [HA-5830]

HOME NEEDS



PEST CONTROL

■ Reddorkyns Pest Control: కాక్రోచ్ జెల్ రూ.499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనె టీగలు, దోమలు. 9989956152. [HA-48309]

PERSONAL CARE



OLD AGE HOME

■ కల్పని హోంకేర్ & ఓల్డేజ్‌హోం వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయడానికి వంట చేయడానికి, పిల్లల్ని చూసుకోవడానికి పనివారిని పంపగలం. 7093153555, 7032769777. [H-693622]

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కి, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య భోజనం, వసతి అతి తక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 8520047454, 9391039990. [H-693438]

■ కాశీలో వృద్ధాశ్రమం నెలకు 7000/- భో॥ వ॥ గంగా నది వద్దున విశ్వనాధునికి దగ్గర కొద్ది మందికి మాత్రమే గీతాప్రచార సమితి. ఫోన్: 8897988391 [H-691037]

TOURS & TRAVELS



■ కాశీలో 9 రోజుల నిద్ర 7000/- మాత్రమే భో॥ వ॥ శ్రీలంక శాంభవీదేవి శక్తి పీఠం, రామాయణ యాత్ర హైదరాబాద్ to హైదరాబాద్ ఫ్లైట్ 7 రోజులు, 37,000/- భక్త సురేష్. 8897988391 [H-691038]



■ తెలంగాణ వార్తలు TV చానల్‌లో టెలికాలర్స్ కావలెను. Qly: ఇంటర్/డిగ్రీ (టార్గెట్ 50 Ads) జీ॥ 10,000/- Aramysamma Temple Bus stop. 9394096141 [H-691612]

■ SODEXO (MNC) కంపెనీ హైటెక్‌సిటీలో పనిచేయుటకు హౌస్‌కీపింగ్‌బాయ్స్, Pantry, Office Boys కుక్స్ వెంటనే కావలెను. సంప్ర: 7993865616/ 7331139558 [H-691706]

■ మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్‌లో గల JP Fasshions నందు Marketingగా పని చేయుటకు 16 మంది యువకులు కావలెను. జీతం: 7000 + 3000 +Inselives ద్విచక్ర వాహనం తప్పని సరిగా కలిగి యుండవలెను. అ:10th-డిగ్రీ. Ph: 86398 44648. [G-597459]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ KMR రియల్టర్స్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ టీమ్ లీడర్స్ కావలెను & MM, CMM, BDO కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ కమీషన్. ఫోన్: 9963384139. [H-691654]

■ టైలరింగ్ 3 నెలల్లో నేర్పించబడును. బాగా నేర్చుకున్న వారికి మా దగ్గరనే వర్క్ ఇవ్వబడును. (M/F టైలర్స్ కావలెను) J.N.T.U. ప్రగతి నగర్. కూకట్‌పల్లి. సంప్ర: 7995322963. [H-691702]

■ గ్రేటర్ హైదరాబాద్‌లో ఉద్యోగ మేళా యువకులకు అద్భుత అవకాశం డైరెక్ట్ జాబ్ 10,000 to 12,000/- + Inc నో టార్గెట్ Q: 8th to Degree, Age: 18 to 27 Yrs. Ph: 9000295585, 7097759815 [HA-1007]

■ అర్జెంటుగా ప్రముఖ బ్యాంక్ ఏజెన్సీలకై M/F స్టాఫ్ కావలెను. జీతం 10 to 20 q: 10 to PG All ఏరియాస్ F/P టైం. ఫోన్: 9866515853, 9515675540 [HA-53]

■ అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ మనికొండ, ఫిలింనగర్, షేక్‌పేట్, జూబ్లీహిల్స్, ఏరియా లో కావలెను. చదువు SSC, జీతం: 11,000/-. ఫోన్:69996992, 7675980623, 7675980636 [HA-6101]

■ ప్రముఖ బ్యాంక్ DSAలో జాబ్ చేయుటకు Female Telecallers కావలెను. Q: ఇంటర్ & Above సాలరీ+ఇన్సెంటివ్స్. మల్లాపూర్, చిక్కడపల్లి (టుడే ఇంటర్వ్యూ) డైరెక్ట్ జాబ్ 9640656337, 8897460502 [H-691076]

■ అర్జంటుగా ప్రముఖ లిమిటెడ్ కం॥కై డెలివరీ(బైకర్స్), కా॥సెం॥, HR, Admin, Acnts, కం॥ ఆపరేటర్. D/N. కా॥. Q: 10th-PG, B.Tech, MBA. జీ:Up to 20K. Ph:9666458157 [H-693873]

■ బోడుప్పల్‌లో ఆఫీస్‌లో పనిచేయటానికి ఆఫీస్ బాయ్స్ కావలెను. & హయత్‌నగర్, ఆటోనగర్‌లో ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయటానికి సె॥గార్డ్స్ కావలెను. సంప్ర॥ 9700833449, 9010000536 [H-693837]

WANTED

■ డెలివరీ బాయ్స్ కావలెను. అమీర్‌పేట్, షేక్‌పేట్, హఫీజ్‌పేట్, మాదాపూర్, సికింద్రాబాద్, కొత్తపేట ఏరియాలలో పనిచేయుటకు Part Time 4AM-8AM. 7997217773, 9666661872. [H-693790]

■ కొంపల్లి, సుచిత్రకి దగ్గరలో ఉండే సిటీలో అన్ని రూట్లు తెలిసిన బ్యాడ్జి నెంబరు గలవారు Uber (ఊబర్) క్యాబ్ నడుపుటకు డ్రైవర్స్ కావలెను. వీక్లీ పేమెంట్. Ph: 8008645555, 9963500660 [H-693533]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. హయత్‌నగర్‌లో 7500 +భోజనం, DSNRలో 7500+భోజనం, అమీర్‌పేట్‌లో సె॥గార్డ్స్ 8500+2 మంత్లీఆఫ్స్, సె॥సూ॥వైజర్స్ 12వేలు. 9949830907, 8096779751. [H-693493]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. ఫంక్షన్ హాల్స్ & స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు పార్ట్ టైం 270/-, ఫుల్ టైం: 550/- డైలీ స్పాట్ పేమెంట్స్ రూం+ ఫుడ్ ఫ్రీ. (కన్సల్టెన్సీ కాదు) 9154097615 [H-691078]

■ బాయ్స్ హాస్టల్‌కు, వంట మాస్టర్, హెల్పర్స్, డ్రైవర్స్, ఆయాలు, 24Hrs, అన్వేషి న్యూస్ చానెల్‌కు AP, TS, HYD లో రిపోర్టర్లు, యాంకర్లు, ఆ॥ బాయ్స్, (చదువు లేకున్నా), జీ: 6-15 వేలు, ఫ్రీ హాస్టల్, వ: 18-65, 9640814777 [H-693880]

■ ప్రముఖ Delivery కంపెనీలకై (250) మంది కా॥సెంటర్, కం॥ ఆపరేటర్, డెలివరీ బాయ్ (Bike Must) Van డెలివరీ, ప్యాకింగ్, సె॥గార్డ్స్ కావలెను. జీ: 10 to 15+ పెట్రోల్ అన్ని ఏరియాలకు. 9290902902. [H-693877]

■ మీరు నిరుద్యోగులా! ఐతే రండి మీ ఖాళీ సమయంలో మీకు నచ్చినట్టు పనిచేస్తూ డబ్బులు సంపాదించుకోవచ్చు. నిరుద్యోగులు, రిటైర్డ్, హౌస్ వైఫ్స్, స్టూడెంట్స్ నెలకి జీ॥ 15-20K. 7095518176 [H-691034]

■ 24 గం॥ ఇంటి వద్దే ఉంటూ పిల్లల, రోసల, వృద్ధుల సేవ చే॥ ఆయాలు, నర్సులు, అటెండర్స్ కా॥ & ఇంటి, వంటపనికి M/F హాస్టల్స్‌లో వంటపనికి భార్య భర్తలు కా॥ 9542930622 [H-693499]

■ ప్రముఖ కంపెనీ సికింద్రాబాద్‌నందు పనిచేయుటకు టెలీకాలర్స్ Females కావలెను. సాలరీ +Incentives. Ph: 7799524946. [HA-1010]

■ మదీనాగూడ, పంజాగుట్ట, సికింద్రాబాద్, హయత్‌నగర్, సంతోష్‌నగర్, ఏరియాలలో సెక్యూరిటీ సిబ్బంది కావలెను. మంచి జీతం+ వసతి కలదు. 9246241031, 7673900200. [H-607879]

■ ఓల్డ్ అల్వాల్‌లో టిషర్ట్స్ కుట్టుటకు టైలర్స్ కావలెను. ఇండస్ట్రీయల్‌లో పనిచేసినవారై ఉండాలి. ఫోన్: 9000901651/ 9676751851 [H-693625]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలకై 500 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. ఫోన్: 8374091793, 9553374370. [H-693938]

■ స్పాట్ జాయినింగ్ All Pvt బ్యాంక్ ఏజెన్సీలలో 400 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. జీతం: 19,000/-, Q: 10 to PG. అన్ని ఏరియాలకు. Ph: 9010129425, 8897051375. [H-693937]

■ డైరెక్టు గుర్తింపు పొందిన మా కం॥లో M/F అన్ని రకాల పోస్టులకై స్టాఫ్ కావలెను. Qlf: 10th/ any Degree జీతం: 12,000- 18,000 లపై రూం+ మీల్స్. సంప్ర॥ 8106413325/ 040-65176699 [H-693195]

■ అర్జెంటుగా ప్రైవేట్ బ్యాంకులకై Female Q:- 10 to PG, జీ: 8K-16K, No Target Home Based works, Daily, weakly payments. జీ: 8K-30K. Ph: 9160864845 [H-691028]

■ MNC బ్యాంక్స్ DSA & BPO లలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. ఫోన్: 9000734626, 9951312464. [H-693238]

■ S.R. నగర్/ అమీర్‌పేట్ కాల్‌సెంటర్, టెలీకాలర్స్, కస్టమర్‌కేర్, కంప్యూటర్ ఆప॥, వ: 18-30, D/N షిఫ్ట్స్, M/F, మంచి జీతం, # 303, గ్రీన్ హౌస్, పాస్‌పోర్ట్ ఆఫీస్ ప్రక్కన, మైత్రి వనమ్. 9391339848. [HA-16514]

■ 5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 400- 800/-, P/F టైం, రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. 9666847563, 7995280048. [H-693981]

■ తెలుగు టెలీకాలర్స్ స్పాట్ జాయినింగ్ జీ: 19,000/- Exp/ Fresh కలెక్షన్ ఎగ్జి॥, రిసెప్షనిస్ట్, డెటాఎంట్రీ, M/F స్టాఫ్ కా॥. P/F టైం, Q:10th-PG, All Areas. 9100369963, 9100349964. [H-691413]

■ జూబ్లీహిల్స్, బాలానగర్ ఏరియాలకై S.O, ASO's సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కా॥ జీ: 10-15 వేలు రూము ఉచితం సంప్ర: 7989189307, 9000488262 [H-691609]

■ ప్రముఖ కం॥ తెలంగాణలో బ్రాంచి ప్రారంభం చేయుటకు బ్రాంచి మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ కా॥ M/F, 18-32 Y, Q:12th-P.G., జీ: ట్రైనింగ్‌లో 8K-10, తరువాత 10K-20K+ వసతి+ ప్రమోషన్ (L.B.నగర్). 9032309872, 9182506076. [H-691075]

■ ఎలక్ట్రీషియన్లు కావలెను. హౌస్ వైరింగ్ చేయుటకు (1-10) సం॥లు Experience గల వ్యక్తులు, భోజనం+ వసతి సౌకర్యం కలదు సైట్ బాచుపల్లి, Near మియాపూర్ 'X' రోడ్. సం॥ 9985557778, 8688857778 [H-693788]

■ అమీర్‌పేట్‌లోగల మా ప్రముఖ కంపెనీ యందు ఉద్యోగ అవకాశాలు కలవు. 60 మంది యువకులు కావలెను. (Qly: 10th-డిగ్రీ) పాస్/ ఫెయిల్, జీ: 15,000 + ఇన్సెంటివ్స్. Age:18-30 సం॥. ఫోన్:7893393129. [H-693838]

■ మియాపూర్, మదీనాగూడ, కోఠి, బాలానగర్, బాచుపల్లి ఏరియాలకై సెక్యూరిటీ సూపర్ వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్ కా॥. జీ: 8-12వేలు. రూం ఫ్రీ. కన్సల్టెన్సీ కాదు. 7993293604, 9000405638. [HA-9258]

■ డైరెక్ట్ జాబ్: బాలానగర్‌లోని కార్పొరేట్ కంపెనీకై సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సె॥గార్డ్స్ వెంటనే కా॥. జీ: 12వేలు/ 8గం॥, 9000/- 8గం॥. ఫోన్: 9492494292, 8897475304. [HA-9256A]

■ Only 1 Day స్పాట్ జాయినింగ్! బాలానగర్, L.B.నగర్, హయత్‌నగర్, కాజిపల్లి, చింతల్ ఏరియాల్లో హెల్పర్స్, ప్యాకర్స్, సూపర్‌వైజర్స్ కా॥ జీ॥ 11-18K. రూం+మీల్స్+బస్ సౌకర్యం. 7799450346. [H-691366]

■ ఆయూష్ ఆయుర్వేదిక్ కం॥నికి హెల్త్ & బ్యూటి డివిజన్‌లో పనిచేయుటకు 16 మంది వివాహిత M/F కా॥ను జీ: 11 వేలు+ ఇంక్రీమెంట్ ఫోన్:9912302432, 040-66772432 [HA-2363]

■ ఫీజు లేదు. షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లో సేల్స్ బాయ్స్ & ప్రముఖ Ltd. కం॥లో హెల్పర్స్, సూ॥వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్ కా॥. జీ: 9-20వేలు, ఫ్రీ రూం, మీల్స్, ESI, P.F. ఫోన్: 7995921759. [HA-7172]

■ 5 & 3 స్టార్ హోటల్స్, ఫిలిం షూటింగ్ ఫంక్షన్స్, క్లబ్స్‌లో క్యాటరింగ్ బాయ్స్, డైలీ పే॥ 300-600 & కం॥లో హెల్పర్స్, హౌస్‌కీపింగ్, టె॥కా॥. జీ: 6- 15,000/-. రూం+ భోజనం ఫ్రీ. 9515158066, 9603149512. [H-691566]

■ అర్జెంట్‌గా ప్రముఖ కార్పొరేట్ ఆఫీస్‌లో పనిచే॥ Exp/Freshers, M/F టెలికాలర్స్ & టీంలీడర్స్ కావలెను. పికప్ బాయ్స్, కా॥. 2 వీలర్ Must, Qly: 10th-P.G. జీతం: 7K-15K, S.R.నగర్. 9014426926/8125601262 [H-691082]

■ KPHB కాలనీ ఏరియాలో ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయుటకు హెల్పర్స్- 10 NO's, కట్టింగ్ ఆపరేటర్స్, ప్రింటింగ్ అపరేటర్స్, బైండర్స్, Trainee అకౌంటెంట్ అర్జంటుగా కావలెను. 7337249495 [H-693798]

■ బాయ్స్/గర్ల్స్ కావలెను. అడ్వర్టైజింగ్ మార్కెటింగ్ & ఆథరైజ్డ్ కంపెనీలకై (గ్లోబల్ షాపింగ్ నెట్‌వర్క్) సాలరీ/ కమీషన్ బేస్‌డ్, జీ॥ 8K-15K అడ్రస్: స్ట్రీట్ నెం.3, గౌతమ్‌నగర్ కాలనీ, శ్రీ సత్య సాయి దేవాలయం, సరూర్‌నగర్, పోస్టాఫీస్ రోడ్, LB నగర్. సంప్ర॥ 040-31003360 [H-693535]

■ తెలుగురాష్ట్రాల్లో సరికొత్త న్యూస్‌చానల్ వీఎస్9లో పనిచేయుటకు ఆసక్తిగల యాంకర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి సెల్ నెం. 9100474849 [HA-1814]

■ అనుభవం ఉన్న కారుడ్రైవర్ టెంట్ హౌజ్ సామాను లోడింగ్, డెకరేషన్ వర్క్‌కు కావలెను. ఎక్జోటిక్ ఈవెంట్స్. 9989802046, 040-23215555 [H-691611]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- తెలుగు కాల్‌సెంటర్ 350 ఖాళీ పోస్టులకు (only Female) స్టాఫ్ అర్జెంటుగా కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. 9603525008, 8801828921. [H-691418]

■ Wanted Female front office Executive Req, for a company. Qly: Graduate with Computer Knowledge, Fluency in English & Hindi. Good Salary@ Ameerpet. Ph: 9985818333. [H-691704]

■ Walk-In-Interview Data Entry Executives. ADONI BPO Solutions Pvt Ltd., 2nd Floor, Above Volkswagen Showroom, Opp. HP Petrol Bunk, Tirumalagiri 'x'Road, Sec-Bad. [H-693241]

■ Wanted Delivery Executives. Salary:13000/-+Incentives, Requirements: Bike, Driving Licence, Android Mobile. Ph: 8886699737 [H-693942]

■ Required Media Promoter. No Sales, No Targer, No Consultancy Direct Joining. Salary: 7K to 9K, Balkampet Road. Call: 7730037956/040-31005509 [H-691316]

■ Wanted Office Assistant & Office Boy For Part Time Job: Q: 10th or Inter. Good Salary, SV. Gems & Jewellor-Hyd. Cont: 9100522814, 9966709787. [HA-111]

■ Wanted Service Technicians for Franchise of Eureka Forbes Water Filters Ltd. Q: 10th Pass. Sal: 10,000+Petrol. ECIL 2 wheeler must. Ph: 9440438580, 8885538580. [H-693441]

■ Wanted Retd. Persons/ VRS/ House Wives/ Business PPL/ CA/ 2nd innings Earn 10K-20K P.M Ph: 9553724137, 8790573700, 7386184085. [HA-48407]

■ Wanted Guards to work at Dilsuknagar, Hubsiguda, Punjagutta & Jubileehills. Contact: 7799017683 [HA-6841]

■ Urgently required Telecallers (Telugu) & field Executives good Salary+ Incen, direct Joining P.No: 508, Topaz building, Panjagutta. Ph: 9177138323, 9550108315 [H-616928]

■ Offline & Online form filling Home based works with daily Weekly & Monthly billings per form Rs. 10/-. 9177532893 [H-691610]

FACULTY TEACHERS

■ Lady Teachers with Good English Communication for Nursery to 7th Class at Science Park School. Upperpalley Near. Attapur. Ph: 9849453977, 9652192180. [HA-1797]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



ఉత్తమ రైతులను సన్మానిస్తున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు

'ఆత్మహత్యల తెలంగాణ'గా మార్చారు

- రైతుల ఆత్మహత్యలపై ప్రభుత్వంలో స్పందనేది..?
- కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ బాగుపడింది లేదు
- రైతుల కోసం బీజేపీ ఆధ్వర్యంలో హెల్ప్ లైన్ నెంబర్
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు

మహేశ్వరం: రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా సీఎం కేసీఆర్‌కు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు పేర్కొన్నారు. రైతుల సమస్యలపై బీజేపీ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. సోమవారం మండల పరిధిలోని తుక్కుగూడ గ్రామంలో సత్యనారాయణ గార్డెన్‌లో బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో రైతు పంచాయతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తానని.. బాధల తెలంగాణగా మార్చారని విమర్శించారు. రైతుల ఆత్మహత్యల తెలంగాణ మారిందన్నారు. కేసీఆర్ కుటుంబ పాలన, నియంత పాలన కొనసాగిస్తూ అన్నదాతల సంక్షేమం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.

వెజిటబుల్ టెర్మినల్ ఏర్పాటు చేయాలి

రైతు పండించిన కూరగాయలు, ధాన్యాన్ని ఇతర దేశాల్లో అమ్ముకోవడానికి విమానాశ్రయంలో ప్రత్యేకంగా వెజిటబుల్ టెర్మినల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చే నిధులను దారిమళ్లిస్తూ మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూమ్స్ ఇళ్ల నిర్మాణం కోసం ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఫసల్ బీమా యోజన పథకంలో రైతులను భాగస్వామ్యం చేయకుండా టీఆర్‌ఎస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. రైతులు పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు రవాణ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో రవాణా శాఖామంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మహేందర్‌రెడ్డికి రైతు సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు.

ప్రభుత్వ పునాదులు కదిలిస్తాం..

నెల రోజుల్లో రైతు సమస్యలను పరిష్కరించకుంటే ప్రభుత్వం పునాదులను కదిలిస్తామని హెచ్చరించారు. బీజేపీ ఆధ్వర్యంలో రైతుల కోసం హెల్ప్ లైన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంతకు ముందు రైతులు పంచాయతీ నిర్వహించి రైతులు నిత్యం ఎదుర్కొంటున్న పలు సమస్యలను మురళీధర్‌రావు దృష్టికి తీసుకొచ్చారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అంతకు ముందు తుక్కుగూడ శ్రీశైలం ప్రధాన రహదారిపైన బీజేపీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఉత్తమ రైతులను ఆయన ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పార్టీ నాయకులు మురళీధర్‌రావును సన్మానించారు. కిసాన్‌మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కొలన్ ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పొతర్ల సుదర్శన్ యాదవ్, రాష్ట్ర నాయకులు బస్వ పాపయ్య గౌడ్, కడారి జంగయ్య, మాధవచారి, మదన్‌మోహన్ గుప్త, ప్రేమేందర్ రెడ్డి, ప్రేమ్‌రాజ్, శేరి నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1 'చీకటి రోజు' : డీజీటీయూ

శంకర్‌పల్లి: సెప్టెంబర్ 1ని చీకటి రోజుగా పరిగణించాలని డీజీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆశీర్వాదం అన్నారు. మండల కేంద్రంలో సోమవారం డీజీటీయూ ఉపాధ్యాయ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అన్నారు. సీపీఎస్ విధానం ద్వారా ఉద్యోగికి ఎలాంటి ఆర్థిక, సామాజిక భద్రత లేకుండా పోయిందని.. ఉద్యోగి మరణించిన తరువాత లేదా పదవీ విరమణ పొందిన తరువాత అతనికి గ్రాట్యుటీ గానీ కుటుంబ పెన్షన్, సర్వీస్ పెన్షన్ అందే పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేవారు. అధ్యక్ష, కార్యదర్శులు మర్పల్లి అశోక్, యం.శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జంగయ్య పాల్గొనారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చాలి

కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు అమీర్

కందుకూరు: ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేసే బాధ్యతను చేపట్టడమే సేవాదళ్ ముఖ్య ఉద్దేశ్యమని కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు అమీర్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని బైరాగిగూడలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు అందుగుల సత్యనారాయణను కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా నియమించి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బంగారు తెలంగాణ సాధనలో భాగంగా సేవ చేస్తూ, పరోక్షంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఇప్పటికే రెండు లక్షల మంది కార్యకర్తలు సేవాదళ్‌లో చేరారన్నారు. టీఆర్‌ఎస్ మహేశ్వరం నియోజకవర్గ నాయకులు కొత్త మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. సేవాదళ్‌తో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. గ్రామ గ్రామాన కూడా సేవాదళ్‌ను విస్తరించాలన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పున్న భిక్షపతి, సీనియర్ నాయకులు కాకి దశరథ, కర్రె కృష్ణ, సదానంద్‌గౌడ్, యాదయ్య, మోహన్‌రెడ్డి, యాత్ అధ్యక్షుడు విఘ్నేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీలు హన్మంత్‌రెడ్డి, ఈశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజేందర్‌రెడ్డి, ఆనంద్, కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భూపాల్‌రెడ్డి, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మహిళా కమిటీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



సత్యనారాయణకు నియామకపత్రం అందజేస్తున్న కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు అమీర్ తదితరులు

అడ్మిషన్లు ఫుల్

సాక్షి, రంగారెడ్డి జిల్లా: జిల్లావ్యాప్తంగా ఉన్న 17 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ ఏడాది ఫస్టియర్‌లో 3,249 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. గతేడాది ఫస్టియర్‌లో చేరిన విద్యార్థుల సంఖ్య 2,117. ప్రస్తుత సంవత్సరంలో ప్రవేశాల తీరు చాలా మెరుగుపడింది. తెలుగు మీడియంలో 2,308 మంది, ఇంగ్లిష్ మీడియంలో 923, ఉర్దూ మాధ్యమంలో 18 మంది చేరారు. ప్రతి కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు అందుబాటులో ఉండగా.. ప్రతి గ్రూప్‌లో 88 మంది విద్యార్థులను చేర్చుకోవచ్చు. అయితే కొన్ని కళాశాలల్లో ఆ సీట్లన్నీ మొదట్లోనే భర్తీ అయ్యాయి. విద్యార్థుల నుంచి డిమాండ్ రావడంతో.. సీట్ల సంఖ్య పెంచక తప్పలేదు. షాద్‌నగర్, రాజేంద్రనగర్, బీహెచ్ఈఎల్, సరూర్‌నగర్, హయత్‌నగర్ కళాశాలల్లో కొన్ని గ్రూపుల్లో విద్యార్థుల సంఖ్య వంద దాటడం సర్కారు కళాశాలలకు ఉన్న డిమాండ్‌ను తేటతెల్లం చేస్తోంది. గత ఏడాది ఇంటర్ ఫలితాల్లో 70.25 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రూ.లక్షలు ఖర్చు చేసి ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల విద్యార్థులు కనీసం పాస్ కాని పరిస్థితుల్లో ప్రభుత్వ కాలేజీల్లో ఉత్తీర్ణత మెరుగుపడింది. దీంతో విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలవైపు మొగ్గ చూపుతున్నారు.

పూర్తిస్థాయిలో అధ్యాపకులు..

గతేడాది వరకు అధ్యాపకుల లేమితో కళాశాలలు కొట్టుమిట్టాడాయి. ఈ పరిస్థితి పునరావృతం కాకుండా.. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే 53 ఖాళీల్లో గెస్ట్ లెక్చరర్లను నియమించారు. జిల్లాలోని సర్కారు కళాశాలలకు 212 బోధనా సిబ్బంది పోస్టులు మంజూరుగా కాగా.. వీటిలో ఒక్కటీ ఖాళీ లేదు. కొన్ని కాలేజీల్లో రెగ్యులర్ ఇంటర్ పాఠాలే కాకుండా.. ఎంసెట్ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. శంషాబాద్, సరూర్‌నగర్, రాజేంద్రనగర్, బీహెచ్ఈఎల్ కాలేజీల్లో ఈ క్లాస్‌లు నిర్వహిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఆంగ్ల మాధ్యమానికి ప్రాధాన్యం..

ప్రస్తుతం అన్ని కళాశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని పరిచయం చేస్తున్నారు. ఏడాదికేడాది ఇంగ్లిష్ మీడియం అందిస్తున్న కాలేజీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. గతేడాది ఐదు కాలేజీల్లో అందుబాటులో ఉండగా.. ఈ ఏడాది 10కి చేరుకుంది. అలాగే గతంలో విద్యార్థుల హాజరు 50 శాతం దాటితే గగనమయ్యేది. ప్రస్తుతం 80 నుంచి 90 శాతం మంది తరగతులకు హాజరవుతున్నారు. ప్రతి కాలేజీలో బయోమెట్రిక్ మెషిన్ల ద్వారా హాజరు తీసుకుంటుండడంతో ఇది సాధ్యమైంది. ప్రతి కాలేజీలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షణ ప్రక్రియ సులభతరంగా మారింది. వసతులు కూడా చాలా మెరుగుపడ్డాయి. దాదాపు అన్ని కళాశాలల్లో పూర్తిస్థాయి ప్రయోగశాలలను అందుబాటులోకి తీసుకొచ్చి సైన్స్ ప్రయోగాలు చేయిస్తున్నారు. దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో హయత్‌నగర్, శంషాబాద్ కళాశాలల్లో 900 మంది విద్యార్థులకు మూడేళ్లుగా మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నారు. షాద్‌నగర్ మండలం మొగిలిగిద్ద కళాశాలలో తొమ్మిదేళ్లుగా ఇది కొనసాగుతోంది. ఇక్కడ 450 మంది మధ్యాహ్న ఆకలి తీర్చుకుంటున్నారు. విద్యార్థులు ఆటలపై ఆసక్తి, అభిరుచి పెంచుకునేలా చేస్తున్నారు. పలు కళాశాలల్లో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వంటి సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. శంషాబాద్‌లో ఐదేళ్లుగా వంద మంది విద్యార్థినులు ఎన్‌సీసీని కొనసాగిస్తున్నారు.

ప్రైవేటుకు దీటుగా..



ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటుకు తీసిపోని విధంగా తీర్చిదిద్దుతున్నాం. గత విద్యాసంవత్సరంలో మెరుగైన ఫలితాలు రావడం, పూర్తి స్థాయిలో అధ్యాపకులు అందుబాటులో ఉండడంతో.. విద్యార్థులు చేరేందుకు వరుస కడుతున్నారు. ఇప్పుడు వెయ్యికిపైగా విద్యార్థులు పెరిగారు. నిత్యం ప్రత్యేక తరగతులు నిర్వహించి.. విద్యార్థుల చదువు, సామర్థ్యాన్ని అంచనా వేస్తున్నాం. దీన్ని బట్టి కాస్త వెనకబడిన విద్యార్థులపై అధిక ఫోకస్ పెడుతున్నాం. ఈ ఏడాది 90 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాం. వచ్చే ఏడాది అన్ని కళాశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెడతాం.

– జయప్రదబాయి, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి

కార్పొరేట్‌కు తీసిపోని కళాశాల

మొగిలిగిద్ద (షాద్‌నగర్ రూరల్): ఆడంబరమైన ప్రకటనలు గుప్పించి లక్షల రూపాయల ఫీజులు తీసుకునే ప్రైవేట్ కళాశాలకు తీసిపోని విధంగా మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాల సత్తా చాటుతోంది. గ్రామస్తుల సహకారం.. అధ్యాపకుల కృషి.. వెరసి ఆ కాలేజీ విద్యార్థులతో కళకళలాడుతోంది. గతంలో ఈ కాలేజీలో 150 మంది విద్యార్థులున్నారు. ఈ సంఖ్యను పెంచేందుకు కళాశాల అధ్యాపకులు బృందాలుగా ఏర్పడి కొందుర్గు, జిల్లేడ్‌చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్ మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి కళాశాల ప్రత్యేకతపై అవగాహన కల్పించారు. దీంతో ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య 238కు చేరుకుంది. సగటున 90 నుంచి 95శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారు.

ప్రత్యేక తరగతులతో మంచి ఉత్తీర్ణత



చదువుపై విద్యార్థులకు మక్కువ పెంచేలా అధ్యాపకులు శక్తి వంచన లేకుండా కృషిచేస్తున్నారు. తరగతులకు గైర్హాజరైన విద్యార్థులను గుర్తించి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందిస్తాం. వీలైనంత వరకు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చేలా చూడమని వారిని కోరుతుంటాం. అలాగే విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి మంచి ఉత్తీర్ణతను సాధించే విధంగా తీర్చిదిద్దుతున్నాం. – లక్ష్మణ్, ప్రిన్సిపాల్, మొగిలిగిద్ద జూనియర్ కాలేజీ

అన్యాయం జరగనీయం

▶ మొదటి పేజీ తరువాయి

జరగనీయబోమన్నారు.అర్హులైన రైతులకు ఇక నుంచి సకాలంలో పరిహార చెక్కులు పంపిణీ జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. గ్రామానికి కిలోమీటర్ దూరం నుంచే ఫార్మాకు భూసేకరణ చేసే విధంగా అధికారులకు ఆదేశాలిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో ఫార్మాసిటీ ఏర్పాటుకు కృషి చేస్తోందని మంత్రి చెప్పారు. ఫార్మాసిటీ ఏర్పాటు జరిగితే ఈ ప్రాంత ప్రజలకు అత్యధిక ఉద్యోగావకాశాలు కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మాసిటీకి తీసుకోబోయే భూదాన్ భూములకు సైతం పరిహారం ఇప్పిస్తానని, ఏళ్లుగా భూదాన్ భూములు సాగుచేసుకుంటున్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పరిహారం విషయంలో కొంతమంది తప్పుడు ఫిర్యాదులు చేస్తూ రైతులకు చెక్కులు అందకుండా కుట్రలు చేస్తున్నారన్నారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించి జైలుకు పంపిస్తానని హెచ్చరించారు. సెప్టెంబర్ 10 లోపే నక్కర్తమేడిపల్లి, నానక్‌నగర్, కుర్మిద్ద, తాడిపర్తి గ్రామాల్లోని ఫార్మాకు భూములిస్తున్న రైతులందరికీ పరిహారం అందేలా కృషిచేస్తానన్నారు. ఫార్మా సమస్యలపై ఈ నెల 31న యాచారం మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని, రైతులు తమ సమస్యలపై ఫిర్యాదులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మధుకర్‌రెడ్డి, ఎంపీపీ జ్యోతినాయక్, జెడ్పీటీసీ కర్నాటి రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, నక్కర్తమేడిపల్లి సర్పంచ్ పాశ్య భాషా, ఎంపీటీసీ సభ్యుడు మోటె శ్రీశైలం, తహసీల్దార్ పద్మనాభరావు, వివిధ గ్రామాల సర్పంచులు బొక్కా నారాయణరెడ్డి, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

3.41 కోట్ల చేప పిల్లలు పంపిణీ చేస్తాం

ఇబ్రహీంపట్నం : ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 3.41 కోట్ల చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తామని మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. జిల్లాస్థాయిలో మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల సరఫరాపై అవగాహన సదస్సును సోమవారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించారు. ఈ సదస్సులో మంత్రి మాట్లాడుతూ.. సుమారు రూ.84 లక్షలతో కోటీ 45 లక్షల చేప పిల్లలను మత్స్యకారులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి సీఎం కృషిచేస్తున్నట్లు తెలిపారు. కులవృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు ఆ వృత్తులను కేసీఆర్ ప్రోత్సాహిస్తున్నడని తెలిపారు. కరువుతో అల్లాడే ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు పాలమూరు– రంగారెడ్డి పథకం ద్వారా డిండి నుంచి మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ప్రాంతాలకు నీళ్లు తీసుకొస్తామన్నారు. దీని గురించి సీఎం కువివరించామని...త్వరలో నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు దీనిపై ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ చేప పిల్లలను పంపిణీ చేసే కాంట్రాక్టర్ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో మూడు విడతల్లో చెరువులు, కుంటల మరమ్మత్తుకు రూ.150 కోట్లను ప్రభుత్వం వెచ్చించినట్లు తెలిపారు. శివన్నగూడ నుంచి బండలేమూర్, యాచారం మీదుగా 2 టీఎంసీల నీటిని ఈ నియోజకవర్గానికి తీసుకొచ్చే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. మత్స్యకార సహకార సొసైటీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిరంజన్‌రెడ్డి, ఆర్టీఏ మధుకర్‌రెడ్డి, మత్స్యశాఖ ఏడీ రాజారాం, మార్కెట్ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ పి.అయిలయ్య, నగర పంచాయతీ చైర్మన్ భరత్‌కుమార్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 9 నాటికి రైతు కమిటీలు వేయాలి

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులతో సమావేశమైన మంత్రి



ప్రజాప్రతినిధులతో సమావేశమైన మంత్రి మహేందర్‌రెడ్డి

సాక్షి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: ప్రభుత్వ నిర్దేశానుసారం సెప్టెంబరు 9నాటికి జిల్లా రైతు కమిటీలను ఏర్పాటు పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. రైతు సమాఖ్యల ఏర్పాటు కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జిగా నియమితులైన మంత్రి మహేందర్‌రెడ్డి సోమవారం రాత్రి ఆయన నివాసంలో ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ(రెవెన్యూ) స్థాయి రైతు సమాఖ్య కమిటీల ఏర్పాటుకు అందరూ సకాలంలో స్పందించాలని కోరారు. రాబోయే రోజుల్లో రైతాంగానికి ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు, రాయితీ సౌకర్యాలు పకడ్బందీగా అమలు చేయడంతో పాటు భూసర్వే కోసం రైతు సమితీలు కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి చెప్పారు. రాష్ట్ర స్థాయిలో 42మంది, జిల్లా స్థాయి, మండల స్థాయిలో 24 మంది చొప్పున, రెవెన్యూ గ్రామ స్థాయిలో 15 మందితో కలిపి రైతు సమాఖ్యలు ఏర్పాటు చేస్తామన్నారు. కమిటీల్లో తప్పనిసరిగా పట్టాదార్ పుస్తకాలు ఉండి స్థానికంగా సాగు చేస్తున్న రైతులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. వీటిలో మూడో వంతు మహిళా రైతులు, అన్ని సామాజిక వర్గం వారికి అవకాశం కల్పించాలన్నారు. మండల, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి సకాలంలో కమిటీలను సిద్ధం చేయాలని సూచించారు. రైతాంగం కోసం సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ ఫలాలు వారికి అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులను సమన్వయం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానంద, యాదయ్య, ప్రకాష్‌గౌడ్, అంజయ్యయాదవ్, కిషన్‌రెడ్డి, తీగల కృష్ణారెడ్డి, సంజీవరావు, సుధీర్‌రెడ్డి, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం నరేందర్‌రెడ్డి, యాదవరెడ్డి, నారాయణరెడ్డి, టీఎస్‌డబ్ల్యూ ఈఐఎస్ చైర్మన్ నాగేందర్‌గౌడ్, నాయకులు గురునాథ్‌రెడ్డి, జైపాల్‌యాదవ్, హరీశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లికి మహర్దశ

▶ మొదటి పేజీ తరువాయి

జాతీయ స్థాయిలో 300 క్లస్టర్లను ఈ ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులోభాగంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అల్లాపూర్‌ను ఖరారు చేసిన ప్రభుత్వం.. తాజాగా శంకర్‌పల్లిని ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన తొమ్మిది క్లస్టర్ల ప్రతిపాదిత జాబితాను కేంద్రానికి పంపింది. ఆర్థిక, సామాజిక, మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం సగటున రూ.30 కోట్లను విడుదల చేయనుంది. క్లిష్ట సర్దుబాటు నిధి(క్రిటికల్ గ్యాప్ ఫండ్)ను కేటాయించనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు అనుబంధంగా ఈ నిధులను వినియోగించుకునే వెసులుబాటు కలుగనుంది. ఎంపిక చేసిన క్లస్టర్‌ను పట్టణప్రాంతానికి అనుగుణంగా తీర్చిదిద్దనుంది. పేదరిక నిర్మూలన, మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు, స్త్రీశక్తి రుణాలతో పాటు ప్రతి వాడనూ పరిశుభ్రంగా ఉంచేలా పారిశుధ్య నిర్వహణ చేపట్టనుంది. వీధి దీపాలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలను జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పర్యవేక్షించనుంది. 15వేల జనాభా కలిగిన శంకర్‌పల్లి పంచాయతీకి శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న జిల్లా యంత్రాంగం.. గిరిజనేతర క్లస్టర్ కింద దీన్ని ఎంపిక చేసింది.

హలో సాక్షి..
చేవెళ్ల: 9866507624
మొయినాబాద్: 9705444295
మొయినాబాద్‌రూరల్: 9849645874
శంకర్‌పల్లి: 9985222610
షాబాద్: 9989312826

సాక్షి రంగారెడ్డి
మన చేవెళ్ల
మంగళవారం | ఆగస్టు | 29 | 2017





శంకర్‌పల్లి మండల పరిధిలోని **ఫత్తేపూర్** గ్రామం వద్ద వికారాబాద్ జిల్లాకు వెళ్లే ప్రధాన రోడ్డుపై పైప్‌లైన్ కోసం తీసిన గుంత అలాగే వదిలేశారు. రాత్రి వేళ గుంతలో పడి చాల ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే మూసివేయాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866507624

రైతులకు పట్టాలివ్వాలి

- యాభై ఏళ్లుగా సాగు చేస్తున్న నాగరకుంట రైతుల ఆగ్రహం
- ప్రజాదర్బార్‌ను అడ్డుకున్న వైఎస్‌ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ

షాబాద్: యాభైఏళ్లుగా భూమిని సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు పట్టాలు అమలు చేసి ఇవ్వాలని మండల వైస్ ఎంపీపీ మంగళి శివకుమార్, నాగరకుంట సర్పంచ్ బర్క శివకుమార్, ఎంపీటీసీ సభ్యురాలు మారెమ్మలు తహసీల్దార్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికి ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌ను అడ్డుకున్నారు. తహసీల్దార్ పనితీరు బాగలేదని మండిపడ్డారు. నాగరకుంట గ్రామంలోని సర్వే నెంబర్ 98,99,111లో గత 60సంవత్సరాలుగా కాస్తులో ఉన్న రైతులకు పట్టాలు మంజూరు చేయాలని, అన్‌లైన్ పహానీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 60 సంవత్సరాలుగా కాస్తులో ఉన్న రైతులకు బదులు కొందరు భూదందాలు నిర్వహించేవారు అన్యాయం చేస్తున్నట్లు ఆరోపించారు. రెవెన్యూ యంత్రాంగంలోని కొందరు అవినీతి అధికారులే రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నాగరకుంట రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 98,99,111 లోని నవాబు భూమిని గత60 సంవత్సరాలుగా కబ్జాల్లో ఉన్న తమ పేర్లపై పట్టాలు అమలు చేయాలన్నారు. గత నెలలో గ్రామ పంచాయతీ కార్యాయలంలో గ్రామ సభలో సాగులో ఉన్న రైతుల పేరా పట్టాలు అమలు చేయాలని తీర్మాణం చేసినా, ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. భూములను దళితులు, బడుగు బలహీన వెనకబడిన తరగతులకు చెందిన వారు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. గతంలోనే ప్రభుత్వం తమకు 13ఎ సర్టిఫికేట్ ఇచ్చినా, పట్టాచేయలేకుండా నిలిపారన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో కబ్జాలో ఉన్నవారికి పట్టాలు చేసి న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో కిసాన్‌రైతు సంఘం అధ్యక్షుడు గజేందర్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అష్మత్ పాష, రైతులు రవి, కిష్టయ్య, చంద్రయ్య, శంకరయ్య, మల్లయ్య, రామయ్య, వెంకటయ్య తదితరులున్నారు.



తహసీల్దార్ అజీజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

న్యూస్ బాక్స్

పీఆర్‌టీయూ టీఎస్ మండల కమిటీ

మొయినాబాద్: పీఆర్‌టీయూ తెలంగాణ మొయినాబాద్ మం డల కమిటీ అధ్యక్షుడిగా శ్యాంప్రసాద్ ఎన్నికయ్యారు. సోమవా రం మండల కేంద్రంలో పీఆర్‌టీ యూ తెలంగాణ నూతన కమిటీ ఎన్నిక జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌యాదవ్‌ల సమక్షంలో నిర్వహించారు. మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా ఆర్.శ్యాం ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కె.సురేందర్, అసో సియేట్ అధ్యక్షుడిగా ఎస్.శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలుగా జి.మంజుల, కార్యదర్శులుగా కె.కృష్ణ, జె.హేమలతలను ఎన్నుకున్నారు.

ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని వినతి

శంకర్‌పల్లి: మహారాజ్‌పేట్ అనుబంధ గ్రామ పంచాయతీలను ప్రత్యేక గ్రామ పంచా యతి చేయాలని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవ కోరారు. సోమవారం ఆయన దొంతన్‌పల్లిని గ్రామ పంచాయతీ చేయాలని కోరుతూ గ్రామస్తులతో కలిసి ఎంపీడీఓ రాధకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుబంధ గ్రామాలపై దృష్టి సారించకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. వినతిపత్రం అందించిన వారిలో రాజు. ప్రభాకర్, ఐజాక్, నరేందర్, మానిక్యరెడ్డి, ప్రేమ్‌రాజ్, శ్రీను, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

అప్సరగడ్డికి మార్కెట్‌లో షెడ్ నిర్మించాలి

చేవెళ్ల: గుడిమల్కాపూర్ మార్కెట్ యార్డులో రైతులు పండించిన అప్సరగడ్డిని విక్రయించేందుకు ప్రత్యేకంగా షెడ్డు ఏర్పాటు చేయాలని సోమవారం రాష్ట్ర రవాణశాఖమంత్రి మహేందర్‌రెడ్డిని చేవెళ్ల మండల రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో చాల మంది రైతులు అప్సర గడ్డి సాగు చేశారని మార్కెట్‌కు తీసుకవచ్చి అమ్మేందుకు చాల ఇబ్బందులు పడుతున్నామని ప్రత్యేకంగా షెడ్డు వేస్తే రైతులు అమ్ముకోవడానికి వీలు ఉంటుందని అన్నారు.

సాక్షర భారత్ కో ఆర్డినేటర్లకు ఉద్యోగాలు కల్పించాలి

షాబాద్: సాక్షర భారత్ కో–ఆర్డినేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని మండల కో ఆర్డినేటర్ భీమయ్య పేర్కొన్నారు. సోమవారం గ్రామస్థాయి కో అర్డినేటర్లతో కలిసి ఎంపీడీఓ పద్మావతికి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా మాకు సరైన గుర్తింపు లేదన్నారు. సోమవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఏడేళ్లుగా అతితక్కువ వేతనాలతో గ్రామ, మండల స్థాయిలో పని చేస్తూ గ్రామంలో వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. గ్రామ, మండల కో ఆర్డినేటర్లకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో వయోజన విద్య కేంద్రాలను గ్రంథాలయాలుగా మార్చాలని డిమాండ్ చేశారు. హెచ్‌ఆర్‌ఏ, కార్మిక చట్టాలను అమలు చేసి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ, మండల కార్యాలయ నిర్వాహన ఖర్చులు, ప్రయాణఖర్చులు చెల్లించాలన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న భీమయ్య తదితరులు

అవినీతి రికార్డులు బయటపెట్టాలి

శంకర్‌పల్లి: గ్రామ పంచాయతీ దుకణాలను రీ టెండర్ వేసి పంచాయతీ రికార్డులు బయటపెట్టాలని సీపీఐ, సీపీఎం మండల నాయకులు సోమవారం ఈఓపీఆర్డీ నర్సింగ్‌రావుకు ఫిర్యాదు చేశారు. సీపీఐ మండల కార్యదర్శి పి. సుధీర్‌కుమార్, సీపీఎం మండల కార్యదర్శిజంగయ్య మాట్లాడుతూ వ్యాపారం కోసమని పంచాయతీ దుకణాలు తీసుకుని బయట వ్యక్తులకు రూ.20వేలకు అద్దెకు ఇచ్చి పంచాయతీకి వెయ్యి రూపాయలు చెల్లించడం ఎంత వరకు సమంజసం అన్నారు. పాలకులు కూడ పంచాయతి అదాయానికి గండి పడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదంటే ఇందులో అందరి చేతి వాటం ఉందన్నారు. పంచాయతి పరిధిలో 290 దుకణాలు ఉన్నాయని ప్రస్తుతం 90దుకణాల సమయం ముగిసినందున వెంటనే టెండర్లు వేయాలని అలా కాకుండా తిరిగి పాలకులు పాత వ్యాపారులకు తక్కువ ధరకే అద్దెకు ఇచ్చేందుకు కుట్రపన్నుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ అవినీతిమయం అయిందని వెంటనే కలెక్టర్ విజిలెన్స్ అధికారులు రికార్డులను స్వాధీనం చేసుకుని పూర్తి వివరాలు తెలపాలని డిమాండ్ చేశారు. పారదర్శకంగా రికార్డులు బయటపెట్టకుంటే తామే పూర్తి రికార్డులు బయటపెట్టే విధంగా పోరాటం చేస్తామని అన్నారు. వినతిపత్రం అందించిన వారిలో బి.గోపాల్‌రెడ్డి, బి.సంగమేశ్వర్, పి.అంజయ్య, షాబొద్దీన్, ఎన్.చంద్రయ్య, మైసయ్య, సీపీఐ రైతు సంఘం అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, సహాయకార్యదర్శి ఎల్.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులు

లోకల్ వాయిస్

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి



గ్రామాలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో మురుగునీరు రోడ్లుపైనే పారుతుంది. చెత్త చెదారం సైతం ఇళ్ల మధ్యలోనే వేస్తుండటంతో ఈగలు, దోమలు ఇళ్లలోకి వస్తున్నాయని వాపోతున్నారు. అధికారులు, నాయకులు సమ స్య తీర్చాలి.

–పాండు, ఊర్లేళ్ల

విద్యుత్ ప్రమాదాలు నివారించాలి



విద్యుత్ తీగలు వేలాడుతుండడం, ట్రాన్స్‌ఫార్మర్లకు ఏబీ స్విచ్‌లు లేకపోవడం, కంచె ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

–భుజంగరెడ్డి, తోలుకట్ట, మొయినాబాద్

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

హజ్ యాత్రలో నగరవాసి మృతి

సాక్షి, సిటీబ్యూరో: హుమాయూన్ నగర్ వాసి మహ్మద్ అబ్దుల్‌లతీఫ్ అదివారం మక్కా నగరంలో మృతిచెందినట్లు రాష్ట్ర హజ్ కమిటీ ప్రత్యేక అధికారి ఎస్ఏ. షుకూర్ సోమవారం తెలిపారు. అబ్దుల్ లతీఫ్ (73) తన భార్యతో ఈ నెల 17న హజ్ యాత్రకు వెళ్లారు. అదివారం ఉదయం అతనికి ఛాతిలో నొప్పి వచ్చింది. మక్కా నగరంలోని అల్ నూర్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 12:30 గంటలకు గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో స్థానిక సేవకుల సహాయంతో మక్కా నగరంలోనే అంత్య క్రియలు నిర్వహించినట్లు తెలిపారు.

వినాయక విగ్రహాలు చూసేందుకు వెళ్లిన బాలుడి అదృశ్యం


ఎం.శివ

చాంద్రాయణగుట్ట: వినాయక విగ్రహాలను చూసేందుకని వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమ య్యాడు. ఈ సంఘటన ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపిన మేరకు.. హనుమాన్‌నగర్ ప్రాంతానికి చెందిన ఎం.చెన్నయ్య కుమారుడు ఎం.శివ(10) ఈ నెల 26న రాత్రి 8 గంటలకు వినాయక ప్రతిమలను చూసి వస్తానంటూ ఇంట్లో చెప్పి వెళ్లాడు. ఎంతకి తిరిగి రాలేదు. బాలుడి ఆచూకీ కోసం అన్ని ప్రాంతాలలో వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో అతని తల్లి ఛత్రినాక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

నాలాలో పడి ఇద్దరి మృతి

జగద్గిరిగుట్ట: వేర్వేరు చోట్ల నాలాలో పడి ఇద్దరు మృతి చెందారు. చేపలు పట్టడానికి వెళ్లి ఓ వ్యక్తి మృతిచెంగా.. మరో చోట వృద్ధుడు నాలాలో పడ్డాడు. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన మేరకు.. మూడు రోజుల నుంచి వరుసగా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లో నుంచి చేపలు నాలాల్లోకి వస్తుండటంతో సోమవారం ఆల్విన్ కాలనీ నాలాలో చేపలు పట్టేందుకు ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన మధు(35) వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో ఫిట్స్ రావడంతో అతను నాలాలో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.


బషీర్ మృతదేహం

భాగ్యనగర్‌కాలనీ : ప్రమాదవశాత్తు నాలాలో పడి ఓ వృద్ధుడు మృతి చెందాడు. కూకట్‌పల్లి ఎస్ఐ గోపినాథ్ తెలిపిన మేరకు.. జగద్గిరిగుట్ట శ్రీనివాస్ నగర్‌లో నివాసముంటున్న షేక్ బషీర్ (65) కూకట్‌పల్లి శక్తి నగర్‌లో సింధూ ట్రావెల్స్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం బషీర్ స్థానికంగా ఉన్న నాలా కల్వర్టుపై కూర్చొని ప్రమాదవశాత్తు జారి పడిపోయి మృతిచెందాడు. సోమవారం ఉదయం కాలనీ వాసులు గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

అగ్ని ప్రమాదం - రూ. కోటి ఆస్తి నష్టం


మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది


షెడ్‌లో దగ్ధమైన కార్లు

అల్వాల్: కారు షెడ్డులో అగ్ని ప్రమాదం సంభవించి రూ. కోటి రూపాయలమేర ఆస్తినష్టం జరిగింది. ఈ సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపిన మేరకు.. అల్వాల్‌కు చెందిన సాయిరెడ్డి ఖానాజీగూడ ప్రధాన రహదారి పక్కన సాయి కార్ సెల్ సెంటర్ పేరుతో కారు మెకానిక్ షాపు నిర్వహిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్న సమయంలో కారు షెడ్డులో హఠాత్తుగా మంటలు అంటుకున్నాయి. షెడ్‌లో ఉన్న పలు కార్లు అగ్ని ప్రమాదానికి గురయ్యాయి. అగ్నిమాపక వాహనాలు మంటలను అదుపులోకి తీసుకురావడంతో చుట్టు పక్కల మంటలు విస్తరించకుండా నిరోధించారు. సుమారు కోటి రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమాదంలో 7 కార్లు దగ్ధమయ్యాయి. కరెంట్ షాక్ వల్లనే ప్రమాదం జరిగి ఉండవచ్చని బాధితుడు పోలీసులకు తెలిపారు. ఇదిలా ఉండగా కారుషెడ్డులో గుర్తుతెలియని వ్యక్తులు గొడవ పడ్డారని అనంతరం ప్రమాదం జరిగిందని ప్రమాదం పట్ల పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రైల్వే కోర్టుకు హాజరైన మంత్రులు


రైల్వే కోర్టుకు హాజరైన మంత్రులు టి. పద్మారావు, కేటీఆర్, నాయిని నర్సింహారెడ్డి తదితరులు

బన్సీలాల్‌పేట్: తెలంగాణ రాష్ట్ర మంత్రులు టి. పద్మారావు, కేటీఆర్, నాయిని నర్సింహారెడ్డిలు సోమవారం సికింద్రాబాద్ బోయిగూడ రైల్వే కోర్టుకు హాజరయ్యారు. 2011 తెలంగాణ ఉద్యమ సమయంలో రైల్ రోకో సందర్భంగా వీరిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణలో భాగంగా మూడు గంటల పాటు మంత్రులు కోర్టు ఆవరణలో కూర్చున్నారు. సోమవారం కోర్టులో సాక్షులను విచారించిన అనంతరం జడ్జి కేసును ఈ నెల 30కి వాయిదా వేశారు. ఈ కేసులో ముగ్గురు మంత్రులతో పాటు మరో 14 మందిపై అప్పట్లో కేసు నమోదైంది. ఉద్యమ సమయంలో తాము తప్పుచేయలేదని, రైళ్లు ఆపలేదని నాయిని మీడియాతో పేర్కొన్నారు.

ఎంజీబీఎస్‌లో ఐదు రోజుల పసికందు లభ్యం

అఫ్జల్‌గంజ్: మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లో సోమవారం ఐదు రోజుల పసికందు లభ్యమైనట్లు అఫ్జల్‌గంజ్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. సోమవారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో 50వ నెంబర్ ప్లాట్ ఫాం వద్ద కుర్చీపై గుర్తు తెలియని పసికందుకు గుడ్డచుట్టి వదిలివెళ్లారని తెలిపారు. ఆర్టీసీ కంట్రోలర్ అందించిన సమాచారం మేరకు పసికందును స్వాధీన పరుచుకొని శిశువిహార్‌కు తరలించామన్నారు. కేసు నమోదు చేసుకొని పాప తల్లిండ్రులకు కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉస్మానియా ఆసుపత్రిలో షార్ట్ సర్క్యూట్

అఫ్జల్‌గంజ్: ఉస్మానియా ఆసుపత్రిలో సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఏసీ దగ్ధమైంది. ఆసుపత్రిలోని నేత్రాలజీ విభాగంలోని హెచ్ఓడీ గదిలో ఈ ప్రమాదం జరిగింది. హెచ్ఓడీ మనీషా సహాయ విధుల నిమిత్తం తన గదిలోకి వచ్చి చూడగా ఒక్కసారిగా పొగలు కమ్ముకుని మంటలు చెలరేగాయి. సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు గది కిటికీ అద్దాలు పగలగొట్టారు. అనంతరం గౌలిగూడలోని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


వీసీ సుమంత్ (ఫైల్)

చిలకలగూడ : ఉన్నత చదువుల కోసం మరో వారం రోజుల్లో ఆస్ట్రేలియా వెళ్లాల్సిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు వీసీ చంద్రశేఖర్ కుమారుడు వీసీ సుమంత్ అలియాస్ కార్తీక్ (22) ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు.. సీతాఫల్‌మండికి చెందిన వీసీ చంద్రశేఖర్‌కు ఇద్దరు కుమారులు. చిన్నకుమారుడు సుమంత్ ఇటీవల డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం మరో వారం రోజుల్లో ఆస్ట్రేలియా వెళ్లనున్నాడు. ఆదివారం రాత్రి 11.45 గంటల సమయంలో స్నేహితుడైన అజయ్‌ను మైలార్‌గడ్డలోని అతని ఇంటివద్ద వదిలివచ్చేందుకు ద్విచక్ర వాహనం (ఏపీ10బీఈ3392)పై సీతాఫల్‌మండి దత్తాత్రేయ ఆలయ లైన్ నుంచి బయలు దేరారు. సీతాఫల్‌మండి చౌరస్తా నుంచి మైలార్‌గడ్డ వెళుతుండగా ఫ్లైఓవర్‌పై నుంచి అతివేగంగా దూసుకొచ్చిన గుర్తుతెలియని డీసీఎం వాహనం వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న సుమంత్ రోడ్డుపై పడటంతో డీసీఎం అతనిపై నుంచి వెళ్లింది. అజయ్ మరో వైపు పడడంతో స్వల్పగాయాలతో బయటపడ్డాడు. అజయ్ ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో సుమంత్ కుటుంబసభ్యులు గాంధీ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే సుమంత్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రమాదం జరిగినా డీసీఎం ఆపకుండా అక్కడి నుంచి మరింత వేగంగా వెళ్లిపోయిందని బాధితుడు అజయ్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

డీసీఎం వాహనాన్ని గుర్తించేందుకు సీసీ కెమెరాల పుటేజీ పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతదేహానికి గాంధీ మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. సీతాఫల్‌మండి హిందు స్మశానవాటికలో నిర్వహించిన దహన సంస్కారాలకు పలుపార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు.

50 కిలోల గంజాయి స్వాధీనం


గంజాయి అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడ్డ ముగ్గురు మహిళలు


సికింద్రాబాద్: రైలులో గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురు మహిళలను అదుపులోకి తీసుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు సోమవారం రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి రూ.7.50 లక్షల విలువచేసే 50 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జీఆర్‌పీ సికింద్రాబాద్ ఇన్‌ఛార్జి ఎస్పీ ఎస్.రాజేంద్రప్రసాద్ తెలిపిన మేరకు.. ఈనెల 27న జీఆర్‌పీ ఎస్ఐలు పలు రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. లోకమాన్యతిలక్ రైలులో అనుమానాస్పదంగా పలు లగేజీ బ్యాగులు కనిపించాయి. అదే రైళ్లలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలను అదు పులోకి తీసుకుని విచారించారు. నగరంలో విక్రయించేందుకు అస్సాం నుంచి గంజా యిని వారు తీసుకొచ్చినట్లు విచారణలో తేలింది. ఒడిస్సాకు చెందిన కొర్ర జమున (30), జి.కాంతమ్మ (28), అనుకం ముట్టి (35)లపై కేసులు నమోదు చేసిన జీఆర్‌పీ పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

స్త్రీ శిశు సంక్షేమ శాఖపై హెచ్చార్సీలో ఫిర్యాదు

నాంపల్లి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఊయల పథకాన్ని అమలు చేయడంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ నిర్లక్ష్యం వహిస్తోందంటూ బాలల హక్కుల సంఘం గౌరవ అధ్యక్షులు అచ్యుతరావు సోమవారం రాష్ట్ర మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు చేశారు. పిల్లల్ని కన్నవారు చెత్త కుప్పల్లో, ముళ్ళ కంపల్లో, మురికి కాలువల్లో పడవేస్తున్నారని, పిల్లలు పందులు, కుక్కలు చీమలకు ఆహారంగా మారుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పిల్లలను కాపాడటానికి ప్రవేశపెట్టిన ఊయల పథకం అమలు చేసే విధంగా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని ఫిర్యాదులో కోరారు. ఫిర్యాదును స్వీకరించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ నవంబరు 11వ తేదీలోగా సమగ్రమైన నివేదికను అందజేయాలని తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది.

రూ.4.5 కోట్ల లాటరీ పేరిట మోసం

– రూ.22 లక్షల స్మార్ట్‌గా దోపిడీ


అరిసిటిడే ఎరిక్ టొచుక్వ్ ఆనంద్

సాక్షి, సిటీబ్యూరో: మీరు 4.5 కోట్ల లాటరీ గెలుచుకున్నారంటూ నగర వాసికి భారీ మొత్తంలో కుచ్చుటోపీ పెట్టిన కేసులో ముగ్గురు నైజీరియన్లతో పాటు మరొకరిని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ ఏసీపీ జయరాం తెలిపిన మేరకు.. నగరానికి చెందిన బాధితుడి సెల్ నంబర్‌కి 2015 ఏప్రిల్‌లో రూ.4.5 కోట్ల లాటరీ విన్నింగ్ ప్రైజ్‌మనీ గెలుచుకున్నట్లు ఎస్ఎంఎస్ వచ్చింది. ఇది నమ్మిన అతడు ఆ నంబర్‌లో సంప్రదించాడు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అకౌంట్ ఆఫీసర్ ఆశిష్ పటేల్ అంటూ ఓ వ్యక్తి పరిచయం పెంచుకున్నాడు. అతడు చెప్పిన మాటలు నమ్మిన బాధితుడు విడతల వారీగా దాదాపు రూ.22 లక్షలు అతడిచ్చిన బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేశాడు. మరో 2.6 లక్షలు ఇస్తే రూ.4.5 కోట్లు నీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయంటూ సమాధానమిచ్చాడు. అయితే ఆశిష్‌ను కలిసేందుకు న్యూఢిల్లీ వెళితే కలవలేదు. దీంతో మోసపోయానని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదుచేసిన పోలీసులు బ్యాంక్ ఖాతాలు, నిందితుడి మొబైల్ కాల్ డేటా ఆధారంగా న్యూఢిల్లీలో ఉన్నట్టుగా గుర్తించారు. ఈ నెల 23న అక్కడి పోలీసుల సహకారంతో గౌజే అరిసిటిడే, ఎరిక్ టొచుక్వ్, టొచుక్వ్, ఆనంద్ నగేషియాను పట్టుకున్నారు. వీరి నుంచి పాస్‌పోర్టు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిని న్యూఢిల్లీలోని సకేత్ కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ వారంట్‌పై నగరానికి తీసుకొచ్చారు. సోమవారం న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

రాష్ట్రంలో డేరా బాబా పాలన

కూకట్‌పల్లి: రాష్ట్రంలో డేరా బాబా పాలన సాగుతోందని టీడీపీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేపీహెచ్‌బీ కాలనీ బస్‌స్టాప్‌లో టీడీపీ జెండా దిమ్మెను కూల్చి వేయగా, దానిని పునర్నిర్మాణం చేసి సోమవారం జెండా ఎగరవేశారు. దీనికి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డేరా బాబా అరాచకాలకు ఫుల్‌స్టాప్ పడిందని, త్వరలోనే రాష్ట్రంలోని డేరా బాబాల అరాచకాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్లలో ఒక్క హామీనీ నెరవేర్చలేదని, దీన్ని ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు సుభాష్ యాదవ్, కార్పొరేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు మొక్కల పంపిణీ



మొక్కలు తీసుకెళ్తున్న విద్యార్థులు

బొంరాస్‌పేట(కొడంగల్) :మండల పరిధిలోని రేగడిమైలారం ఎంపీపీఎస్‌లో సో మవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మొక్కల ను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు హరితహారం, మొక్కల సంరక్షణ, చెట్ల పెంపకం ఆవశ్యకతను వివరించారు. ప్రతి విద్యార్థి కి రెండు మొక్కలను పంపిణీ చేశారు.

బడ్జెట్‌ను రజకులు సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి(వికారాబాద్): రజకుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.250 కోట్లు ఇచ్చినందుకుగాను సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రాష్ట్ర రజక జేఏసీ జిల్లా అధ్యక్షుడు పి.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బడ్జెట్‌ను రజకులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ కుటుంబం నుంచి ఒక్కరి చొప్పున 11–15 మంది వరకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సామూహిక సెలవుకు అనుమతి ఇవ్వాలి




ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

దౌల్తాబాద్ (కొడంగల్): సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 1న సామూహిక సెలవుకు అనుమతి ఇవ్వాలని మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘా ల నాయకులు సోమవారం ఎంఈఓ హాజిమలాంగ్మియాకు వినతిపత్రం అందజేశారు. నూతన పెన్షన్ విధానంతో రాష్ట్రంలోని 1లక్ష 20వేల మంది ఉద్యోగుల కుటుంబాలు వీధినపడుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో తాము నిర్వహించే నిరసనకు వచ్చే నెల 1న సెలవు ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో బందెప్ప, సాయిలు, రాజు, రాములు ఉన్నారు.

లేగదూడల పట్టివేత

ఆందోళనకు దిగిన గోరక్షక దళ సభ్యులు



యువకులు అడ్డుకున్న లేగదూడలు

ధారూరు(వికారాబాద్): గోవులను తరలిస్తున్నారని అనుమానించి గోరక్షక దళ యువకులు అడ్డగించారు. లేగదూడలతో పాటు నాలుగు ఆవులను తరలిస్తున్నారనే సమాచారంతో ధారూరుకు చెందిన యువకులు (గోరక్షక సభ్యులు) అడ్డగించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వివరాలు.. బంట్వారం మండలం తొర్మామిడి గ్రామం నుంచి ధారూరుకు రోడ్డు మార్గంలో ఆవులను తరలిస్తున్నారని వెంకటాపూర్‌కు చెందిన ఓ యువకుడు ధారూరులోని గోరక్షక దళ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చి బైక్‌లపై వెళ్లి సభ్యులు రుద్రారం గ్రామ సమీపంలో రోడ్డుపై తరలిస్తున్న లేగదూడలను అడ్డగించారు. ధారూరు పశువైద్యాధికారి స్వాతి పోలీసుల సూచన మేరకు అక్కడికి వెళ్లి లేగదూడల వయసును నిర్ధారించారు. ఆవులు లేకపోవడంతో పోలీసులు లేగదూడలను వదిలిపెట్టారు. రెండేళ్లలోపు దూడలను విక్రయించడానికి వీలులేదని, ఇతర వాటిని విక్రయించవచ్చని ఎస్ఐ సంతోష్‌కుమార్ చెప్పారు. లేగదూడలను విక్రయించవచ్చని, వధించేందుకు వీలులేదని పశువైద్యాధికారి స్వాతి తెలిపారు.

విజృంభిస్తున్న విషజ్వరాలు

- తండాల్లో అడుగడుగునా పైపులైన్ లీకేజీలు
- కలుషిత నీరే దిక్కంటున్న తండావాసులు
- మరమ్మతులు చేయిస్తా: ఈఓపీఆర్డీ

పెద్దేముల్(తాండూరు):

గిరిజన తండాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. కలుషిత నీరు తాగి తండావాసులు రోగాల బారిన పడుతున్నారు. స్థానికంగా మౌలిక వసతులు కరువైనా వారిని పట్టించుకునే నాథుడు లేక బిక్కుబిక్కుమంటున్నారు.

పెద్దేముల్ మండలంలోని ఆత్కూర్ తండాల్లో గిరిజనులు జ్వరాలతో తల్లడిల్లుతున్నారు. అడుగడుగునా పైపులైన్ల లీకేజీలు, తాగునీళ్లు కలుషిత కావడంతో అదే నీరు తాగి రోగాలబారిన పడుతున్నారు. పైపులైన్ లీకేజీకి గురవుతున్నా ఇప్పటి వరకు సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. ఆత్కూర్ పంచాయతీ అనుబంధం గ్రామం ఆత్కూర్ తండా. తండాకు చెందిన సేనాబాయి (50), వేదిత్ (12), కమిలిబాయి (40), నర్సింగ్ (45), కమిలిబాయి(35), శంకర్ (25), కవలలు రాము, లక్ష్మన్ (12)లతో పాటు మరికొంత మంది జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. సేనాబాయికి మూడు రోజుల నుంచి జ్వరం తగ్గకపోవడం సోమవారం ప్రైవేట్ వైద్యులు గ్లూకోస్ పెట్టారు. 12ఏళ్ల వేదిత్‌ను పెద్దేముల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. తండాల్లో ఎండాకాలంలో పైపులైన్ కోసం తవ్విన గుంతలు మూయకపోవడం, పైపులైన్‌లు మరమ్మతులు చేయకపోవడం, వర్షం నీరు కలుషితం కావడంతో రోగాల బారిన పడుతున్నామని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పైపులైన్ లీకేజీ



గ్లూకోజ్ బాటిల్ ఎక్కిస్తున్న దృశ్యం



బాలుడితో కుటుంబ సభ్యులు

మరమ్మతులు చేయిస్తా : ఈఓపీఆర్డీ

అత్కూర్ తండాలో పైపులైన్ లీకేజీల విషయమై ఈఓపీఆర్డీ మధుసూదన్‌కు వివరణ కోరగా అత్కూర్ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి రెండు రోజుల్లో పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేయిస్తానన్నారు. తండాలో వైద్య శిబిరం ఏర్పాటుకు వైద్యాధికారులతో మాట్లాడతానని తెలిపారు. దోమల నివారణకు కూడా బ్లీచింగ్ పౌడర్, దోమల మందులను పిచికారి చేయిస్తాని చెప్పారు.

మౌలిక వసతులు కల్పించాలని ధర్నా

మోమిన్‌పేట(వికారాబాద్): మండల కేంద్రంలోని బస్టాండులో మౌలిక వసతులు కల్పించాలని మండల రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగుదొడ్లు, తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చినుకు పడితే చాలు బస్టాండ్ మొత్తం బురదమయంగా మారుతోందని, దీంతో ప్రయాణికులు రోడ్డుపై నిల్చోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. పలుమార్లు వికారాబాద్ డిపో మేనేజర్‌కు సమస్యలు విన్నవించినా ఎలాంటి స్పందనలేదన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఇలాఖాలో బస్టాండు దుస్థితి ఘోరంగా ఉందన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు బస్సులు వదిలేది లేదన్నారు. వికారాబాదు డిపో మేనేజర్ భాను ప్రకాష్, డీఎస్పీ హరి అక్కడకు చేరుకొని సమస్యలు పరిష్కరిస్తామని ధర్నా ఉపసంహరించుకోవాలని వారితో తెలిపారు. వారు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరాజోద్దీన్, సుభాష్‌గౌడ్, వెంకట్, హఫీజ్‌ఖాన్, మజార్, సాంబారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, నారాయణ, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మోమిన్‌పేటలో బస్టాండులో నిలిపిన బస్సులు



ధర్నా చేస్తున్న రాజకీయ జేఏసీ నాయకులు

సీపీఎస్ అంతం.. జాక్టో పంతం

- ఉద్యోగ భద్రత కల్పించాలి
- ఎస్టీయూటీఎస్ ఉపాధ్యాయ సంఘం
- నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ ఎదుట నిరసన

వికారాబాద్ అర్బన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలుచేయాలని ఎస్టీయూటీఎస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బసిరెడ్డి, మాణిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, ఉద్యోగులు పలకల బ్యాడ్జీలు ధరించి కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల పాలిటశాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని ఎత్తేసే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2004 నుంచి సీపీఎస్ విధానాన్ని విధానపరంగా తీసుకొస్తూ దాని అమలు విషయాన్ని ఆయా రాష్ట్రాల ఇష్టాయిష్టాలకు వదిలేసిందన్నారు. అలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానంలో ఉన్న సుమారు 1.25 లక్షల మంది ఉద్యోగుల క్షేమం కోరి సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలుచేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నర్సింహులు, వేణుగోపాల్, బసప్ప, సత్తయ్య, రాములు, రామక్రిష్ణ, రహీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

జూనియర్ చెఫ్..



చిట్టి చేతులతో గరిట పట్టి అద్భుత రుచులు సిద్ధం చేశారు. ఒకరికొకరు పోటీపడి మరీ తమ ప్రతిభను నిరూపించుకున్నారా చిన్నారులు. కూకట్‌పల్లి ఫోరం సుజనామాల్‌లో జూనియర్ చెఫ్ ఫైనల్ పోటీలు నిర్వహించారు. ఈనెల 25, 26 తేదీల్లో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపిన 20 మంది ఫైనల్స్‌లో పోటీ పడ్డారు. వీరికి 'పాస్తా అండ్ బర్గర్ స్పెషల్' టాస్క్ ఇవ్వగా ముగ్గురు విజేతలుగా నిలిచినట్టు సుజనా ఫోరంమాల్ జీఎం తన్వీర్ షేక్ తెలిపారు. మొదటి విజేతగా స్కంధన్, రెండు, మూడు స్థానాల్లో అనీష్, హీరవ నిలిచారు.

– సాక్షి, సిటీబ్యూరో



అపర్ణ సరోవర్‌లో ఉత్సవ ఉత్సాహం..





నల్లగండ్ల అపర్ణ సరోవర్‌లో గణేష్ ఉత్సవాలు అంబరాన్నంటాయి. అపర్ణ సరోవర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మట్టి గణపతిని ప్రతిష్ఠించి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి తాల్ సరోవర్ టీం నృత్యాంజలి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువత, చిన్నారులు డ్యాన్సులు, కీర్తనలతో సందడి చేశారు.

– శేరిలింగంపల్లి







పుత్లిబౌలిలో యువసేన యూత్ అసోసియేషన్ గణేశుడు

భిన్నరూపుడు..
బొజ్జ గణేశుడు

వినాయక చవితి ఉత్సవాలు మహానగరంలో అద్భుత సామూహిక వేడుక. గల్లీల్లో వెలిసే మండపాల్లో బొజ్జ గణేశుడు విభిన్న రూపాల్లో కొలువుదీరాడు. ఒక్కో రూపానికి ఓ అర్థం, పరమార్థం ఉండేలా విగ్రహాలను రూపొందించారు. దేశభక్తిని చాటుతూ తన ప్రాణాలను భరతమాతకు అర్పిస్తున్న సైనికుడు ఓ మండపంలో కొలువుదీరితే.. మరోచోట సదర్ గణపతి దర్శనమిస్తున్నాడు. ఇలాంటివి మరెన్నో ప్రత్యేకతతో కనిపిస్తున్నాయి. సోమవారం ఖైరతాబాద్ మహాగణపతి దర్శనం కోసం భక్తులు తరలివచ్చారు. ప్రాంగణంలో సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

– సాక్షి, సిటీబ్యూరో



చేలాపురాలో.. జై జవాన్.. జైకిసాన్..



చార్మినార్ వద్ద సదర్ గణేశుడు..



డ్రైఫ్రూట్స్ అలంకారంలో బసవతారకం కేన్సర్ ఆస్పత్రి సమీపంలోని విజయ గణపతి



ఖైరతాబాద్ మహాగణపతి వద్ద సాంస్కృతిక సందడి..



నింబోలి అడ్డాలో గంగా సమేత ఈశ్వర అవతారంలో..



బర్కత్‌పురాలో ఉగ్ర నారసింహుడు తోడుగా..



గౌలిదొడ్డిలో ఆంజనేయ సమేతంగా..



గౌలిగూడలో శ్రీరామ గణేశుడి చెంత వాల్మీకీ మహర్షి



గౌలిపురా గాంధీబొమ్మ వద్ద ఏకాదశముఖ అవతారంలో..



రాజ్‌భవన్‌రోడ్‌లో వక్కలతో రూపొందించిన గణపతి



ఎల్‌బీనగర్ సిరినగర్‌లో న్యూస్ పేపర్ గణపతి

వాక్ for స్ఫూర్తి..



మనసున్న హృదయాలు ర్యాంప్‌ని మెరిశాయి.. మానవత్వపు అందాన్ని చూపించాయి. బేగంపేటలోని స్ఫూర్తి ఫౌండేషన్‌కు విరాళాలు సేకరించేందుకు నగరానికి చెందిన డివైనోస్ లేడీస్ క్లబ్ సోమవారం 'వాక్ ఫర్ కాజ్' పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఇందుకు తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్ వేదికైంది. సినీస్టార్ కాజల్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరైంది. క్లబ్ సభ్యులు డిజైనర్ దుస్తులు, ఆభరణాలు ధరించి ర్యాంప్‌వాక్ చేశారు. క్లబ్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఈ వేడుక నిర్వహించినట్టు క్లబ్ నిర్వాహకులు శిల్పా చౌదరి, మంజు గింజి తెలిపారు. నేహ అగర్వాల్ డిజైన్ చేసిన ఆభరణాలు మగువల మనసు దోచుకున్నాయి.

– సాక్షి, సిటీబ్యూరో






కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాలలాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా కైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

తెలుసా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి




రంగులు వేయండి





ఇదీ చేనేత లెక్క



రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు :

రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇళ్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్టనష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41, 337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%
తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4%
నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3%
మేడ్చల్ జిల్లా చివరి స్థానం

ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.

ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.

అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.



టీకాలు తప్పనిసరి : ఎంపీపీ

షాబాద్: మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయించడంతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఎంపీపీ జ్యోతి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కక్కులూర్ అంగన్‌వాడీ కేంద్రంలో టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 9నెలల పిల్లలనుంచి 15సంవత్సరాలలోపు ఉన్న విధ్యార్ధులు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పంతుల్‌అజీం, ఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

శంకర్‌పల్లి: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మోకిల తండా ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం రమేష్ అన్నారు. పాఠశాలలో సోమవారం బయోసీడ్స్ సం స్థ వారు ఉచితంగా విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల చదువుల కోసం దాతలు సహా యం చే యడం సంతోషమన్నారు. కార్యక్రమంలో దాతలు సచిన్, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

చెక్‌డ్యాం తొలగించాలని గ్రామస్తుల ఆందోళన

శంకర్‌పల్లి: చెరువులోకి వర్షం నీరు రాకుండా ఏర్పాటు చేస్తున్న చెక్‌డ్యాంను వెంటనే తొలిగించాలని పొద్దుటూర్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. చెరువులోకి నీళ్లు రాకుండా నగరానికి చెందిన స్థల యజమాని రామ్‌దేవ్ పట్టాపొలంలో అడ్డంగా చెక్‌డ్యాంలు నిర్మిస్తున్నాడని సోమవారం చెక్‌డ్యాం నిర్మాణం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చెక్‌డ్యాం నిర్మాణం వల్ల చెరువులోకి నీళ్లు రావని ఇప్పటికే ప్రగతిరిసార్ట్స్ వారు చెక్‌డ్యాంలు నిర్మించి చాలావరకు నీళ్లు రాకుండా చేశారని ఇప్పుడు రాందేవ్ నిర్మించే చెక్‌డ్యాంతో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. చెక్ డ్యాంను వెంటనే తొలిగించాలని రెవెన్యూ అధికారి నర్సింలు, వీఆర్‌ఓ కృష్ణకు గ్రామస్తులు విన్నవించారు. అయితే నీటిపారుదల శాఖ ఏఈ రామస్వామి వివరణ కోరగా పట్టాపొలంలో చెక్‌డ్యాంలు నిర్మించుకోవచ్చని ఆపడానికి వీలు లేదని చెరువులోకి వచ్చే కాల్వ కాదని అలా అయితే తాము చెక్‌డ్యాం నిర్మాణం ఇప్పటికే ఆపేవాళ్లమని అన్నారు. రాందేవ్ మాట్లాడుతూ నీటి సంరక్షణలో భాగంగానే చెక్‌డ్యాంలు నిరిమ్రంచుకున్నామని కొంతమంది గ్రామస్తులు డబ్బుల కోసం ఇబ్బందులకు గురి చేస్తూ రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

మొయినాబాద్ రూరల్: ప్రభుత్వం ఆపదలో ఉన్నావారిని అదుకుంటుందని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన మండలంలోని అజీజ్‌నగర్ గ్రామాన్ని సందర్శించి గ్రామానికి చెందిన బోనాల మహేందర్‌కు రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. మహేందర్ ఆరు నెలల కిందట ప్రమాదశాత్తు లిఫ్టులో పడి గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగలి రాములు, అద్వాని, గంజిరవి, పెద్ది పోచయ్య తదితరులు ఉన్నారు.

గణనాథుడికి నిత్యపూజలు



ఆమ్డాపూర్‌లో పూజలు చేస్తున్న మహిళలు



శంకర్‌పల్లిలో అన్నదానం చేస్తున్న గణేష్ యూత్



హిమాయత్‌నగర్‌లో మట్టిగణపతికి పూజలు



నిమజ్జనానికి తరలిన గణనాథులు

మొయినాబాద్ రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో మండపాల వద్ద గణనాథులు నిత్య పూజలందుకుంటున్నారు. వివిధ గ్రామాల్లో మూడు రోజుల నుంచే గణపతులను నిమజ్జనాలకు తరలిస్తున్నారు. పిల్లలు, పెద్దలు భక్తి శ్రద్ధలతో గణనాథుడిని కొలుస్తున్నారు. భక్తులు

మొదలైన నిమజ్జనాలు

బ్యాండు మేలలతో నిమజ్జనం చేస్తున్నారు.

అన్నదాన కార్యక్రమం

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండలంలో గణేష్‌నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో సోమవారం గణేష్ యూత్ అసోసియోషన్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, వైస్ఎంపీపీ శశిధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ దండుసంతోష్, మాజీ సర్పంచ్ ఆత్మలింగం, రవీందర్, మాజీ ఉప సర్పంచ్ సాతప్రవీణ్, గోవర్ధన్‌రెడ్డి, రాము, మోహన్, గణేష్ యూత్ అసోసియోషన్ సభ్యులు రాఘవేందర్, అరుణ్, మణిప్రకాశ్, సిద్దార్ధ, శ్రీకాంత్‌చారి, చందుచారి, శ్రీధర్, శేఖర్, మనీష్, రాజశేఖర్, రమేష్ పాల్గొన్నారు.



మొయినాబాద్‌లో....



సురంగల్‌లో పూజలు చేస్తున్న భక్తులు



ఆమ్డాపూర్‌లో నిమజ్జనం చేసేందుకు వెళ్తున్న కుటుంబం

ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఎంపీడీఓకు ఫిర్యాదు చేసిన ఎంపీటీసీ రాములమ్మ

షాబాద్: ప్రొటోకాల్ పాటించకుండా ఎంపీటీసీ సభ్యురాలిని అవమాన పరిచిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మన్‌మర్రి ఎంపీటీసీ సభ్యురాలు చాకలి రాములమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం షాబాద్ ఎంపీడీఓ పద్మావతికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బోడంపహాడ్‌లో మిషన్ భగీరథ పథకం కింద వాటర్ ట్యాంకుల నిర్మాణంకోసం ఈనెల 27న భూమి పూజ చేశారు. ఎంపీటీసీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రొటోకాల్ పాటించలేదని మండిపడ్డారు. గతంలోకూడ బోడంపహాడ్‌లో పలు అభివృద్ధి పనులకు గ్రామ కార్యదర్శి కూడా ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు సంబంధించి కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రొటోకాల్ విలువలను కాపాడాలని అవసరమైతే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

అంగన్‌వాడీల వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ డివిజన్ ప్రధాన కార్యదర్శి జంగయ్య

మొయినాబాద్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రెండు నెల్లుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి టి.జంగయ్య అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంగన్‌వాడీలకు సమయానికి వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అంగన్‌వాడీలపై పని భారం పెంచుతూ నెలనెలా వేతనాలు ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనాలు రూ.18 వేలు ఇవ్వాలని.. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అంగన్‌వాడీల సమస్యలపై సెప్టెంబర్ 19న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న సమ్మెలో అంగన్‌వాడీలంతా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు నర్సింలు, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎం.రత్నం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

మొయినాబాద్ రూరల్: గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్‌ల సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి, కేతిరెడ్డి పల్లి సర్పంచ్ గొటికే రమేష్ పేర్కొన్నారు. మండలంలోని కేతిరెడ్డిపల్లిలో సోమవారం గ్రామ పంచాయతీ నిధులతో గ్రామ సమీపంలో దహనవాటిక, భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దారెడ్డి కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి హరికిషన్, నాయకులు దర్శన్, వజీర్, మనోజ్‌కుమార్, రాంరెడ్డి, విఠల్‌రెడ్డి, నర్సింహ, అసిఫా, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



దేవకుమార్
అంశం : రైతు సమన్వయ కమిటీలు
చేవెళ్ల ఏడీఏ

ప్రశ్న: రైతు సమన్వయ కమిటీలకు ఏమైనా మార్గదర్శకాలు వచ్చాయా?
జవాబు: జీఓ వచ్చింది. ఇంకా పూర్తి మార్గదర్శకాలు లేవు.
ప్రశ్న: జీవోలో ఏముంది?
జవాబు: ఈ జీవో ప్రకారం గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటుచేయాలని ఉంది. సెప్టెంబర్ 1నుంచి 15వరకు టైం షెడ్యూలు ఇచ్చారు. అయితే గ్రామ, మండల స్థాయిలో సెప్టెంబర్ 9లోపు వేయాలని ఉంది.
ప్రశ్న: కమిటీలో ఎంత మంది సభ్యులు ఉంటారు?
జవాబు: కమిటీలో రెవెన్యూ గ్రామానికి చెందిన 15మంది సభ్యులుండాలి. 1/3 మహిళారైతులుండాలని ఉంది.
ప్రశ్న: సభ్యులకు సంబంధించి ఎలాంటి మార్గదర్శకాలున్నాయి?
జవాబు: ఈ కమిటీలో ఉండే సభ్యులు తప్పనిసరిగా గ్రామంలో భూమి ఉండి వ్యవసాయం చేస్తున్నవారై ఉండాలి. దీంతోపాటు గ్రామంలో ఉండే అన్ని సామాజికవర్గాల నుంచి ఒక్కో సభ్యుడు తప్పనిసరిగా కమిటీలో ఉండాలే చూడాలని ఉంది.
ప్రశ్న: ఈ కమిటీలను నియమించేదెవరు?
జవాబు: ఈ కమిటీలను నియమించేందుకు నోడల్ విభాగం ఉంటుంది. జిల్లా స్థాయిలో కలెక్టర్ నోడల్ అధికారిగా ఉంటారు. రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర వ్యవసాయశాఖ ఉంటుంది. జిల్లాస్థాయిలో కలెక్టర్‌కు వ్యవసాయాధికారులు సహకారం అందిస్తారు.

–చేవెళ్ల :

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(**integrated circuit**) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (**Optical fiberes**) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
   1) ఎరుపు 2) నలుపు
   3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(**Diode**) ఉపయోగం ఏమిటి?
   1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
   2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
   3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
   4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?



జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం

   1) క్రిట్రాన్ 2) MOSFET
   3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
   1) సిలికాన్ 2) కార్బన్
   3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
   1) ఇనుము 2) కార్బన్
   3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
   1) అతినీలలోహిత కిరణాలు
   2) మైక్రో తరంగాలు
   3) పరారుణ వికిరణం
   4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
   1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
   3) పాలి వినైల్ క్లోరైడ్
   4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
   1) పొటాషియం క్లోరైడ్
   2) సెల్యూలోజ్ నైట్రేట్
   3) పొటాషియం నైట్రేట్
   4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
   1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
   2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
   3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
   4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
   1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
   1) బెర్నౌలీ సిద్ధాంతం
   2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
   3) పాస్కల్ సూత్రం
   4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
   1) మైక్రో తరంగాలు
   2) పరారుణ తరంగాలు
   3) శబ్ద తరంగాలు
   4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
   1) అనునాద శబ్దం
   2) సంపోషక వ్యతికరణం
   3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
   4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
   1) ఎరుపు 2) తెలుపు
   3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
   1) అనుదైర్ఘ్య తరంగాలు
   2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
   4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.

Real Numbers

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

a = bq + r, o ≤ r ≤ b

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, 225 = 135 × 1 + 90

Since the remainder 90 ≠ 0, we apply the division lemma to 135 and 90, to get 135 = 90 × 1 + 45

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get 90 = 45 × 2 + 0

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since o ≤ r < 3, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now $(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

పదో తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as $x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) 5005 = 5 × 7 × 11 × 13

ii) 7429 = 17 × 19 × 23

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

z = 5 × 7 = 35

y = 2 × z = 2 × 35 = 70

x = 2 × y = 2 × 70 = 140.

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore



BANK POs, Clerks Special Reasoning

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

